స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 15 - :: హైదరాబాద్ మంగళవారం 16 - 1 - 1962 :: - 4 పేజీలు 7 నయాపైసలు

బొమ్మను చూపించి, శబ్దాన్ని వినిపింపజేసే క్రొత్తరకం టేప్ రికార్డ్

మాస్కో, జనవరి 15

సోవియట్ రేడియో సౌండ్ రికార్డింగ్ పరిశోధనా సంస్థ బొమ్మను చూపుతూ, శబ్దాన్ని వినిపింపజేసే ఒక క్రొత్తరకం టేప్ రికార్డర్‌ను డిజైను చేసింది. ఇది మామూలు టేప్ రికార్డర్ మాదిరిగానే ఉంటుంది కాని దీనికి ఉపయోగించే టేపు వేరువిధంగా ఉంటుంది అందువల్ల రికార్డు చేయబడిన శబ్దం తిరిగివినిపించటమేగాక, టెలివిజన్ తెరమీద బొమ్మకూడా తిరిగి కనబడుతుంది.

అష్టగ్రహ కూటమివల్ల ప్రపంచయుద్ధం రాదు

పాట్నా, జనవరి 15; ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్ర వేత్త పండిత విష్ణుకాంత్ ఝా వచ్చేనెల పర్వదినమున్న అష్టగ్రహకూటమివల్ల ప్రపంచ యుద్ధ ప్రమాదం ఏర్పడదని తెప్పారు.

తమకు పద్మశ్రీ బిరుదం అన్వయిస్తున్న సందర్భంగా తూర్పు పాట్నాలో ప్రసంగిస్తూ పండిత్ ఝా అష్టగ్రహకూటమి దుష్ఫలితాల గూర్చి ప్రజలు గొప్పగా ఆందోళనచెందవలసిన అవసరంలేదనిఅన్నారు. ప్రపంచ వివిధ ప్రాంతాలలో సహజమైన ప్రకృతి అరిష్టాలు వ్యాధులు సంభవించగల ప్రమాదంఉన్నదని తెప్పారు.

రాష్ట్ర రాజకీయాలలోకి తిరిగి శ్రీ సంజీవరెడ్డి ప్రవేశం

తాము అసెంబ్లీకి పోటీ చేస్తున్నటుల స్పష్టీకరణ

కాంగ్రెస్ పెద్దల సలహాను పాటిస్తున్నామని పత్రికా సమావేశంలో వెల్లడి

హైదరాబాద్, జనవరి 15

ఈసారి ఎన్నికల్లో తాను ఆంధ్రప్రదేశ్ శాసన సభకు పోటీ చేస్తున్నానని నేటి ఉదయం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి విలేఖరులకు తననిర్ణయం తెలియజేశారు. ఢిల్లీలోను, రాష్ట్రంలోను గల పెద్దలు, సహచరులు, స్నేహితుల సలహామేరకు తానీ నిర్ణయం తీసుకున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నిన్న ఇక్కడికి వచ్చిన శ్రీ సంజీవరెడ్డి రాజభవన్‌లో బసచేశారు. యీ ఉదయం అక్కడనే విలేఖరుల గోష్ఠి జరిపారు.

అయితే ఇంకా తానే నియోజకవర్గంనుండి పోటీ చేయదలిచింది శ్రీ సంజీవరెడ్డి చెప్పలేదు. తనకు చోటివ్వడానికి చాలా మంది కాంగ్రెసువారు తాము వైదొలుగుతామని అంటున్నారట. నేడు శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్ నుండి విమానంలో మదరాసు వెళ్ళారు. అక్కడ నుండి ఆయన చిత్తూరు, అనంతపూర్, కర్నూలు జిల్లాలలో పర్యటించి ఢిల్లీ వెళుతారు. ఈ పర్యటన ముగిసేలోగా ఆయనతన నియోజకవర్గాన్ని ఎన్నుకుంటారు.

జనవరి 19 న తాను తిరిగి ఢిల్లికి వెళ్ళేలోగానే తన నామినేషన్ పత్రం దాఖలు చేస్తానని కూడా శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రకటించారు.

విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ సంజీవరెడ్డి తానెవరితోనో పోటీ కోసం రాష్ట్ర రాజకీయాల్లోకి తిరిగి రావడంలేదని కాంగ్రెసువాదిగా తాను ఎక్కడ సేవచేయమంటే అక్కడ సేవ చేయవలసి ఉంటుందని ఢిల్లీలోను హైదరాబాద్‌లోను కూడా పెద్దలు, సహచరులు, స్నేహితుల సలహాలను అనుసరించి తాను రాష్ట్రశాసన సభకు పోటీ చేస్తున్నానని అన్నారు. నిన్న శ్రీ సంజీవరెడ్డి తాను తిరిగి రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశించే విషయమై హైదరాబాద్‌లో తన సహచరులను, స్నేహితులను సమావేశ పరచి సంప్రదించారు. అనంతరమే నేడు తన నిర్ణయాన్ని ప్రకటించారు.

తాను పోటీచేయడానికే నిర్ణయిస్తే తాము వైదొలగ గలమని కోస్తా జిల్లాల నుండి, రాయలసీమ నుండి, తెలంగాణ నుండి కూడా కాంగ్రెసువారు చెప్పారనీ కాగా తానే నియోజకవర్గంనుండి పోటీ చేయాలన్నదొక సమస్య కాదనీ శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు.

సంజీవయ్య పోటీ విషయం ఢిల్లీలో తేల్చబడుతుందట

ఆంధ్రప్రదేశ్‌లోఇంకాఅనిర్ణీతంగా ఉన్న 8 లోకసభ స్థానాలు 6 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల పేర్లను ఢిల్లీనుండి ఏ. ఐ. సి. సి. ప్రకటిస్తుందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఏమైనా అకస్మాత్ కారణాలవల్ల 20 వ తేదికి నామినేషన్‌లు వేయవలసిన అభ్యర్థులు వేయక పోయినా మరేకారణాలైనా అభ్యంతరమువచ్చినా తగు ఏర్పాట్లు చేసే అధికారము ప్రదేశ్ అధ్యక్షులకు, ముఖ్యమంత్రులకు ఇవ్వబడినట్లు శ్రీ సంజీవరెడ్డి తెలియ జేశారు.

ఎన్నికల్లో కాంగ్రెసు విజయము తథ్యమనీమహారాష్ట్ర, గుజరాత్‌వంటి కొన్నిచోట్ల కాంగ్రెసు బలం పెరుగ వచ్చునని ఆంధ్ర ప్రదేశ్‌లో యథాతథంగా ఉండగలదనీ కూడా శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు. స్వతంత్రపార్టీ కమ్యూనిస్టు పార్టీలవారు కలిసినంత మాత్రాన కాంగ్రెసుకేమీ ప్రమాదం లేదనీ ఆ కలయిక వాళ్ళ తత్వాలనే బయటపెట్టగలదనీ ఆయన అన్నారు.

క్రొత్త కాంగ్రెసు అధ్యక్షుడు

కాంగ్రెసు అధ్యక్షుడే స్వయంగా ఎన్నికల రంగములో దిగి ఫలితాల అనంతరం తానేక ప్రధానస్థానాన్ని రాష్ట్రంలో ఆక్రమించుకొనే తరుణములో కాంగ్రెసు అధ్యక్ష పదవి మాటేమిటని ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి యీలోగా ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగే అవకాశం లేకపోయిన పక్షంలో ఎన్నికల అనంతరం కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై క్రొత్త కాంగ్రెసు అధ్యక్షుని విషయం తేల్చగలదన్నారు

గోవావ్యవహారం

శ్రీ నీలం సంజీవరెడ్డి తన గోష్ఠిలో గోవా విషయం ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వము గోవా, డయ్యూ, డామన్‌లలోని బుదుత కీచులపయి తీసుకొన్న చర్య రాజకీయాలకు సంబంధించినది కాదనీ, మిలిటరీ చర్యతీసుకొను అవసరము ప్రభుత్వానికి కలిగిందని వివరించారు.

ఈ చర్య కేంద్ర మంత్రివర్గముచే నిర్ణయించబడినను ఏ మంత్రికి కూడా భారత దళాలు గోవాపై దాడిచేయు సరియయిన తేదీ తెలువదని అన్నారు. గోవాపై మరియితర పోర్చుగీసుస్థావరాలపై ప్రభుత్వము తీసికున్న చర్య, భారత ఎన్నికల దృష్ట్యా తీసుకొన్న చర్య కాదనికూడా ఆయనఅన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, మాజీ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు చాలమంది శాసనసభ్యులు ఇతర కాంగ్రెసుప్రముఖులు నేడు కాంగ్రెసు అధ్యక్షునికలిసి రాష్ట్రంలో ఎన్నికలవాతావరణాన్ని గురించి చర్చించారు.

గిజెంగా నిర్బంధం

లియోపాల్డ్‌విల్లి, జన 15

లుముంబా వర్గీయుల నాయకుడు కాంగో కేంద్ర ప్రభుత్వ ఉప ప్రధాని అంటోని గిజెంగా స్టేన్లివిల్లిలోని తన ఇంట బందీ చేయబడినాడు. ఈ భవనాన్ని సమితి ఇథోపియన్ సైనికులు జనరల్ లుండులా సైనికులు కాపలా కాస్తున్నారు.

గిజెంగాను బలవరచే మూడువందల సైనికులు లొంగిపోయినారు. వారి వద్దగల ఆయుధాలు స్వాధీనము చేసుకోబడినవి. ఈ వారాంతములోగా గిజెంగా లియోపాల్డువిల్లికి పట్టుకొని రాబడుతాడని తలచబడుతున్నది. కాంగో పార్లమెంటు నేడు గిజెంగా జాతి విద్రోహకారిగా మారినటుల అభిశంసనను ప్రకటించింది. ఈతను తిరిగి ఉపప్రధానిగా వ్యవహరించవలసే అవకాశము లేదనే చెప్పవచ్చును. గిజెంగా అణచివేతతో కాంగో కేంద్ర ప్రభుత్వానికి ఇక కటాంగా రాష్ట్ర సమస్యే మిగిలి పోయింది.

కర్నూలు జిల్లా గిద్దలూరు తాలూకా పోచుపల్లలో తిమ్మరాజు చెర్వుకు రాష్ట్ర ప్లానింగ్ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఈనెల 12 వ తేదీన శంకు స్థాపన చేశారు.

స్టాలిన్ కాలంలోకి నేటి కృశ్చేవ్ ఏం చేశాడు?

కిరాతక క్షుద్ర చరిత్రగల కమ్యూనిస్టుపార్టీ ఒక పార్టీగా చెప్పదగినది కాదని శ్రీ మూర్తి చెన్నారెడ్డి

ఖమ్మం, జనవరి 15

(స్వకీయ విలేఖరి)

ప్రపంచంలో ఉన్నతమైన సంపూర్ణ ప్రజాస్వామిక ప్రతిపత్తి గలిగినదేశం మనదేశం ఒక్కటేనని, స్వాతంత్ర్యం పొందిన 15 సంవత్సరాల స్వల్పకాలంలో విదేశాలకు సైతంఆశ్చర్యంకలిగించేటంత భారీ అభివృద్ధిని సాధించామనీ, స్వాతంత్ర్యం పొందిన యూరపుదేశాలలోఇంత సత్వరాభివృద్ధి జరగలేదనీ, పూజ్య బాపూజీ, ప్రధాని నెహ్రూల నాయకత్వాన కాంగ్రెసు ప్రభుత్వం సాగించిన కృషిఫలితమేనేటి యీమనమహోన్నత స్థితికి కారణమనీ, నేడు మూడవసారి జనరల్ ఎన్నికలు జరుగుతున్నవనీ, తామందరూపవిత్రమయిన మీటటును కాంగ్రెసు సంస్థకు యిచ్చి గెలిపించి సువ్యవస్థితమైన ప్రజాస్వామికాన్ని భారతదేశంలో రక్షించుకోవలసినదిగాకోరుతూ మాజీ మంత్రి డాక్టర్ మూర్తి చెన్నారెడ్డి ఖమ్మంజిల్లా కాంగ్రెసు ఎన్నికల ప్రచార కార్యక్రమాలనుప్రారంభిస్తూఉద్ఘాటించారు.

అత్యంతదరిద్రావస్థలోవున్న భారతభూమిలో జాతీయ కాంగ్రెసు సంస్థ ప్రభుత్వ బాధ్యతను స్వీకరించింది. నిర్మలమైన నలుబదికోట్ల భారతప్రజల హృదయాల సమైక్యశక్తి తప్పితే ప్రభుత్వానికివేరేఅండలేదనీ గత రెండున్నర దశాబ్దాలస్వల్పపరిమితి దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి పరచాలన్న మహాదర్శంతో కృషిచేస్తున్నదనీ, రెండు పంచవర్ష ప్రణాళికలను జయప్రదం చేసుకొని ఎంతో అభివృద్ధి గడించామని శ్రీ చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్వల్పమైన ఏచిన చిన్న పొరపాట్లనో పురస్కరించుకొని కాంగ్రెసు సంస్థను విమర్శించడం, ఆ పార్టీకి ఓటు నివ్వ వద్దనడంచాలా అన్యాయమనీ, విశాలదృష్టితో నేడు దేశమంతటా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తిలకిస్తే అలాంటి విమర్శనకుబుద్ధిపోదనీ, కాంగ్రెసును విమర్శించే పెద్దలు కూడా కొందరున్నారు. తమ అధికారాలకు స్వార్థ ప్రయోజనాలకు వినియోగపడని దళంలో ఈ రకమయిన విమర్శల ద్వారా సాధించడానికి పని గట్టుకుంటున్నారనీ అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీవైఖరిని గూర్చిప్రసంగిస్తూ దాన్ని ఒకపార్టీగా పేర్కొనడం కూడాఅనుచితమనీప్రతిపనికీఅడ్డుతగలడం, అంతఃకలహాలు రేపడం వారి శాశ్వత కార్యక్రమంగా వుంటున్నదన్నారు. అంతర్జాతీయ పార్టీ తమదని పేర్కొనేకమ్యూనిస్టుపార్టీకికమ్యూనిస్టులకూ ఆప్రేరణరష్యావైనా వీటిలో

(చివరపేజీ చూడుడు)

గోవాకు వెళ్ళడానికై పర్మిట్‌ల విధానం

న్యూఢిల్లీ, జనవరి 15

ఈ నెల 22వ తేదీ నుండి గోవాను దర్శించడానికి వెళ్ళేవారికై పర్మిట్ విధానం ప్రవేశపెట్టబడుతుంది.

భారతవిదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ ఈ పర్మిట్ల జారీ చేయగలదు.

ఢిల్లీలో సంజీవయ్య సంప్రదింపులు

న్యూఢిల్లీ, జన 5

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ఇక్కడ శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్ర హోం మంత్రి లాల్‌బహాదుర్ శాస్త్రిగారల కలసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రవేశింప నుండటానికై సంప్రదించారు.

శ్రీ సంజీవయ్య జగ్‌జీవన్‌రాంను గూడా కలిశారు. వత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూ తాము లోకసభకు పోటీ చేయవలసినదిలేక శాసన సభకు పోటీ చేయవలసినది నిర్ణయించుకొనడానికై కాంగ్రెసు హైకమాండ్ సలహా పొందడానికి వచ్చామన్నారు. రేపుగూడా వీరుకేంద్ర హోం మంత్రి శాస్త్రికలిసి హైద్రాబాదుకు ప్రయాణము కాగలరు.

మీనన్‌పై ఆరోపణలకు ప్రధాని నెహ్రూ ఖండన

తమ విధానాలనే ఆతను అనుసరిస్తున్నాడని కాంగ్రెసుకే ఓటు వేయాలని విజ్ఞప్తి

బొంబాయి, జన 15

ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విధానాలు తమకు నచ్చుతాయి కాని కృష్ణమీనన్ వానిని ఆచరణలో మసిపూసి మారేడుకాయగా చేయ ప్రయత్నిస్తున్నాడని ఎవరైనా అంటే అది పూర్తిగా మోసమే కాగలదని ప్రధాని నెహ్రూ ఇక్కడ ప్రకటించాడు.

ఇక్కడ దాదాపు ఐదులక్షల ప్రజ పాల్గొన్నబహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ప్రభుత్వ విధానాల ప్రజలు వ్యతిరేకించడాన్ని తాము గ్రహించగలమని ఒకవైపు తమ విధానాలు నచ్చుతాయంటూ కృష్ణమీనన్‌ను మంత్రివర్గం నుండి తీసివేయాలనడం తమను తమ తెలివితేటలను అవమానించినటులనే భావిస్తామని స్పష్టంచేశారు.

రాను న్న ఎన్నికలలో ప్రజలు భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే బలపరుస్తున్నామని ప్రభుత్వం అండనే ఐక్యంగా ఉన్నామని పూర్తి ప్రపంచానికి చాటాలని కోరారు ప్రధాని నెహ్రూ-

గాంగ్రెస్ అభ్యర్థులకే ఓటువేయాలని తాము కోరుతున్నామని ఈ విషయమై ప్రజలు నిర్ణయించుకోవాల్సిన సమయమిదనిఅన్నారు. ఆయాపార్టీల పాలసీలను కార్యక్రమాలనుపరిశీలించి తమట్లు వేయటానికి ఎన్నికలు అవకాశమిస్తాయని దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టకపోతే భారతదేశం అంతరంగికంగా ఛిన్నాభిన్న మయ్యేదని శ్రీ నెహ్రూ అన్నారు- ప్రజల ఐక్యతను పరిపోషించి దేశాన్ని ముందుకు తీసుకోపోగల పార్టీ కాంగ్రెస్ తప్ప మరేం లేదని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు-

మంజీరా నదిలో పడవ మునక

6 గురుస్త్రీల దుర్మరణం

హైద్రాబాదు, జన 15

మంజీరానదిలో హైజాబాద్‌వద్ద ఈ నెల 9 వ తేదీన ప్రయాణీకుల పడవ మునిగి ఆరుగురుస్త్రీలు మరణించారు. దీనిలో మొత్తం 25 మంది ప్రయాణీకులు ఉన్నారు మునిగిపోగా మిగిలిన 16 గురు ఈదుతూ వొడ్డుకు చేరుకున్నారు.

మహాబూబు నగర్ రాష్ట్రానికాదర్శం కావాలి

ఇతరపార్టీల బెడదలేని యీ జిల్లాలో కాంగ్రెసు ఐక్యత చూపాలని శ్రీ నరోత్తమరెడ్డి

(మా విలేఖరి) మహబూబ్‌నగర్, జనవరి 15

సామ్రాజ్య శక్తులకు గుండెలో బల్లెమై దేశానికి స్వాతంత్ర్యము లభింపజేసిన కాంగ్రెసును బలపరచవలసిందిగా ప్రజలను ఉద్బోధిస్తూ శ్రీ యన్. నరోత్తమరెడ్డి మహబూబునగరంజిల్లా ఎన్నికల ప్రచారోద్యమానికి ప్రారంభోత్సవము జరిపారు.

స్థానిక మునిసిపల్ గ్రౌండులో జనవరి 11వ తేదీ సాయంకాలము డి. సి. సి. అధ్యక్షులు శ్రీ కె. శిద్దిలింగప్ప అధ్యక్షతన ఈ బహిరంగసభ జరిగినది. జిల్లా కార్యదర్శి శ్రీ రంగదాసు స్వాగతం చెప్పారు. శ్రీ నరోత్తమరెడ్డి మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్ర్యమును సాధింపజేసి సత్యం అహింసా సిద్ధాంతాలతో పురోగమించుచున్న కాంగ్రెసును బలపరచవలసిందని సెలవిచ్చారు. వరంగల్ జిల్లా, నల్గొండ జిల్లాలవలె ఈ జిల్లాకు కాంగ్రెసేతర పార్టీల బెడద లేదు. కావున జిల్లాలోని అన్నినియోజక వర్గాలలో కాంగ్రెసును గెలిపించుటకై ముందంజ వేయాలని ఆయన తెలిపారు. కాంగ్రెసు గత చరిత్రను ప్రజలు స్మరించి ఆనాటి యోధుల త్యాగాలు గమనించి కాంగ్రెసుపట్ల మన భక్తిని ప్రకటించాలె కమ్యూనిస్టుపార్టీనిగూర్చి ప్రస్తావించి శ్రీ నరోత్తమరెడ్డి గత నిజాంపాలనములో గడ్డాకార్లతో ఈపార్టీ చేతులు కలిపి ఎన్నో హత్యాకాండలు చేసిందనీ కమ్యూనిస్టుపార్టికి దేశక్షేమ దృష్టిలేదనీ భారతదేశంలో కొంత భూభాగాన్ని చైనా ఆక్రమించిన ఈనాడు ఈపార్టీ చైనా విధానమువల్ల మూగవ్రతము పట్టుటప్రజలుగమనించాలనీ అన్నారు. వృద్ధకాంగ్రెసువాదులచేపర్పడినస్వతంత్రపార్టీఅభివృద్ధినిరోధకుల బృందంగా నున్నది. ఈపార్టీకి ఒక విధానమంటూ లేదు. రాజాజీలాంటి పెద్దమనుష్యులు ఈపార్టీకి నాయకులు గ్రామస్థాయిలో దీనికి బలము కనుపించదని ఆయన వివరించారు. మహబూబునగరంజిల్లా వాసులు ఇతర పార్టీలకు స్థానమివ్వక మాతృసంస్థ అయిన కాంగ్రెసును గెలిపించటములో ఆంధ్రప్రదేశ్‌కు ఆదర్శ ప్రాయులుగా ఉండాలెనని ఆయన ఉద్బోధించారు. మహబూబు నగర్ నియోజకవర్గములో ఇబ్రాహీం అలీ కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించబడినారు కావున గత ఎన్నికలలోకూడా ఈస్థానమున ఓడిపోయినది. కావు ఈసారి మత దృక్పథము విడవాడి ప్రజలు కాంగ్రెసును బలపరచాలని కోరారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (జిల్లా పరిషత్తు అధ్యక్షులు) ప్రసంగిస్తూ యావత్ప్రపంచానికి శాంతిప్రసాదించుచున్న భారతజాతీయ కాంగ్రెసును బలపరచుట ప్రతి భారతీయుని కర్తవ్యము శాంతిదూత జవహర్‌లాల్ గారిని బలపరచాలంటే ప్రజలు కాంగ్రెసును బలపరచాలి.

శాంతినికోరే ప్రపంచ మంతా మనదేశమువైపు చూచుచున్న ఈసమయములో ప్రజలు నీతినియమాలులేని ఇతరపార్టీల జోలికిపోక కాంగ్రెసును బలపరచి తమ ఓటుహక్కును సద్వినియోగ పరచాలన్నారు.

(చివరపేజీ చూడుడు)

140 పార్లమెంటు, 900 అసెంబ్లీ స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ పోటీ

పార్టీ అభ్యర్థుల తుది జాబితాప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 15

140 పార్లమెంటరీ, 900 శాసనసభా స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారు. కమ్యూనిస్టు అభ్యర్థుల తుది జాబితా నేడు ప్రకటించబడింది.

ప్రస్తుతం లోకసభా సభ్యులుగా నున్న 80 మంది, రాష్ట్రాల శాసన సభ్యులుగానున్న 200 మంది దాదాపు అందరూ తిరిగిరానున్న యెన్నికల్లో పోటీచేయుచున్నారు. పోటీలోపార్టీ నట్టి ప్రముఖులు శ్రీ నఫన్‌చంద్ర గుప్త, వి. పి. చాయర్‌లు మాత్రమే

అన్ని రాష్ట్రాల్లో యిప్పటి కన్నా అధిక స్థానాలనే జయిస్తామను నమ్మకమును పార్టీ కలిగియుండి, పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వాన్నే ఏర్పాటు చేస్తారట. అచట నుండి 182 శాసన సభా స్థానాలకు, 22 లోకసభా స్థానాలకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను నిలువుచున్నారు.

ఆంధ్ర, ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లోకూడ కమ్యూనిస్టుపార్టీ పెద్దు అభ్యర్థులను నిలువుచున్నది.

మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో యితర పార్టీలతో యెన్నికల పొత్తు కుదుర్చుకున్నారు.

అజయఘోష్ మృతి పార్టికి తీరని నష్టమే అయినా అందువల్ల పార్టీఎన్నికావకాశాలకు భయమేమీలేదని భావించబడుచున్నది.

రెండు వారాల్లో 228 మంది మృతి

అల్జీరియా ఘర్షణల ఫలితం

అల్జీర్స్, జన 15

జనవరి 1 నుండి 14 వరకు అల్జీరియాలోజరిగిన ఘర్షణలవల్ల228మంది చనిపోయారనీ489 మంది గాయపడ్డారనీ, 7 సంవత్సరాల క్రితం విప్లవము మొదలైనప్పటినుండి రెండువారాల్లో యింతమంది యెప్పుడూ చనిపోలేదనీ నేడు ఇచ్చటక్రైంచి సైనికాధికారులు వెల్లడించారు. మొన్న ఆదివారము ఒక్కరోజు 81 మంది చనిపోయారు, 70 మంది గాయపడ్డారని కూడ అధికారులు తెలిపారు.

For Marriages & OTHER HAPPY OCCASSIONS
GIVE FASHIONS CONCESSION COUPONS
THE IDEAL & USE FUL GIFT
available at all Branches of
FASHIONS
ELECTRIC DRY-CLEANERS

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు
నేడు స్త్రీల రోజు
నేడు పురుషులకు ప్రదర్శనమునకు ప్రవేశము లేదు
రాబోవు స్త్రీల రోజు : 23-1-62
EX 62—26

ఖాదీ గ్రామ పరిశ్రమ ప్రదర్శనము
నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో
జనవరి 27 నుండి ఫిబ్రవరి 6 వరకు.
శ్రీ డి. సంజీవయ్యగారు
(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)
జనవరి 27 వ తేదిన ప్రారంభోత్సవము జరుపుదురు.
వివరములకు
కార్యదర్శి.
ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి
గాంధీభవన్—హైద్రాబాదు.

బందిపోటు దొంగ లచ్చి హతమార్చబడాడని వార్త

గ్వాలియర్, జనవరి 15

భిండ్ జిల్లాలో బందిపోటు దొంగ లచ్చి అతని అనుచరులిద్దరు పోలీసులతో జరిగినమర్షణలోహతులయ్యారనిఇక్కడికిసమాచారమందింది. భిండ్ జిల్లాలో ప్రజలకు భీతావహం కలిగించిన లచ్చి ముఠా యెత్తుక పోయిన కొందరు వ్యక్తులు విముక్తి పొందింపబడ్డారు. లచ్చి ముఠా నుండి కొన్నిఆయుధాలు, మందుగుండు సామగ్రి కూడ లభించింది.

కృష్ణదేవరాయాంధ్రభాషా నిలయ వజ్రోత్సవాలు మార్చికి వాయిదా

హైదరాబాదు, జన 15

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ వజ్రోత్సవాలు 1962 మార్చికి వాయిదా వేయబడినవని ఒక పత్రికా ప్రకటన చేయబడింది. ఫిబ్రవరిలో యెన్నికలు జరుగుచున్నందున ప్రముఖులు కొందరు యీ వుత్సవాల్లో పాల్గొనుటకుఅవకాశముండదు. కనుక యీ మార్పు చేయబడిందని ప్రకటనలో వెల్లడించబడింది.

రైలు ప్రయాణీకులకు

మీ లగేజీలో ఆభరణములు, వజ్రములు, గడియారములు, నిల్కులు, శాల్వలు, కెమెరాలు, సంగీత వాద్యములు.

లేక ఇతర

"ప్రత్యేక వస్తువులు"

కలిగియుండే యెడల, అట్టి విలువైన వస్తువుల తీసుకొని పోవుటకు రైల్వేవారికి అప్పగించునప్పుడు రు. 500/-లకు పైగా ఒకే ప్యాకేజీలో ఉన్న విలువైన వస్తువుల జాగ్రతకు క్రింది సలహా మన్నింపవలెను.

(1) బుకింగ్ సమయములో లిఖిత పూర్వకముగా అట్టి దాని విలువ తెలుపుట మరియు.

(2) మామూలు ఫ్రయిట్ చార్జీలపైన తెలుపబడిన అదనపు విలువ శాతము చెల్లించుట.

లేని యెడల అట్టి వస్తువులు చెడిపోవుట, నష్టపడుట దెబ్బతినుట, తగ్గిపోవుట మున్నగు బాధ్యతలు రైల్వే పాలక వర్గమువారు అంగీకరించరు.

పైన పేర్కొనబడిన వస్తువులు మరియు అనేక ఇతర వస్తువుల కొరకు ఐ.ఆర్.సి.ఎ. కోచింగ్ టారిఫ్ నెం. 18 లోగల ప్రత్యేక వస్తువుల జాబితాలో చూడండి.

మీరు సంప్రదించే యెడల సమీపమునగల స్టేషన్ మాస్టర్ పూర్తి సమాచారమును ఇవ్వగలడు.

"సెంట్రల్ & వెస్టరన్ రైల్వేలు"

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

నెం. 48/1/1962/Catg/3c/34

1962 సం॥ ఫిబ్రవరి 1వ తేదీ నుండి రెండు మాసములకొరకు సికింద్రాబాద్ వద్ద జి.టి.ఇ. డ్రైనింగ్ కార్ సర్వీస్‌కు ఉల్లిపాయలు, ఆలుగడ్డలు (ఉర్లగడ్డలు) సప్లయి చేయుటకుగాను నియమిత ఫారములమీద టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ఫారములు సెట్టు ఒక టింటికి రు. 2/- స్వయముగాగాని లేక పోస్టుద్వారాగాని చెల్లించిన, డివిజినల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్, వారి కార్యాలయము నుండి పొందగలరు.

టెండర్లు నమూనాలతోసహా సీల్డు కవరులో పంపవలెను. టెండర్లను 24-1-1962 తేది 15-00 గంటలవరకు అంగీకరించి అదే రోజున 15-15 గంటలకు తెరువబడును.

గొప్పవేలం అమ్మకం

ప్రముఖ వ్యాపార కేంద్రమైన ఉస్మాన్‌గంజ్‌లో సింగిల్, డబుల్ అంతస్తులు నెం. 490 నుండి 497 మరియు 900 నుండి 902 నెలకు రు. 457/- కిరాయ వచ్చునట్టి వాటిని 19-1-1962 శుక్రవారం సా॥ 8-00 గం. వేలం వేయబడును.

నెలకు రు. 457/- కిరాయ వచ్చునట్టి మస్జీలు, గోదాములను ఎక్కువ పాటదారుపేర వేలంలో అమ్మబడును.

వివరములుగల కరపత్రములు పంచిపెట్టబడు చున్నవి.

జె. మూసా అండ్ సన్స్
ఫోన్: 5111 ఆక్షనీర్స్

ప్లవసం॥ పుష్య శు పంచదశి
రా 7-58కృత్తిక వ॥ 11-17
రా వ 8-45 మొ: 5-24 వరకు
(శాలివాహన శకము: 26-10-1883)
16-1-1962 మంగళవారము

"న్యాయంబులు ధర్మం
బులు, నాయువులుం
దనూబలములు నంతం
తకు వత్సా యెంత
యుం దఱు గుం
ద్రేతా యుగ ముం
దొడంగి మనుజతతి
కరయంగన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

16 జనవరి 1962

మంగళ వారము

లిపి సంస్కరణము

—(o)—

1958 వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన లిపి సంస్కరణ సంఘము యిటీవల తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించియున్నది. లిపి సంస్కరణ సంఘము సమర్పించిన యీ నివేదిక 1961 సంవత్సరము డిసెంబర్ నెలలో ప్రభుత్వ గెజెట్‌నందు ప్రకటించబడినది. ఈ లిపి సంస్కరణ సంఘము పరిశీలనాంశాలలో అనేక విషయాలున్నవి; కొన్ని అవసరమైనవి; మరికొన్ని అనవసరమైనవి. నేటి తెలుగు లిపిని టైపు, షార్ట్‌హాండ్ తదితర సాంకేతిక అవసరాలకు అనుగుణ్యముగ తీర్చిదిద్దుటకు యేవైనా కొన్ని సూచనలు, సలహాలు చేయుటకు యీ లిపి సంస్కరణ సంఘ నియామకము జరిగినచో యెవరికి యెట్టిఅభ్యంతరము ఉండెడిదికాదు. కాని ప్రభుత్వము నియమించిన యీ సంఘము ఉద్దేశాలలో నొకటి, ప్రస్తుతమున్న అందమైన తెలుగు అక్షరసముదాయమును కన్నడ లిపితో కలగాపులగము చేసివేసి ఏకలిపి నొకదానిని రూపొందించుటయని స్పష్టమగు చున్నది. ఇది విచారకరమైన విషయము. ఇప్పుడు తెలుగు లిపిని కన్నడ లిపితో కలిపి ఏకలిపిని రూపొందించుకోవలసిన అవసరము అవంతయును కనుపించుటలేదు. ఈ ఏకలిపి ఉద్యమములో మైసూరు ప్రభుత్వానికి యేమాత్రమును కుతూహలమున్నట్లు కనుపించుటలేదు. మరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి యీ విపరీతమైన అభిప్రాయము యెందుకు కలిగినదో దురూహ్యముగానున్నది. ఈ ఏకలిపి సంరంభాన్ని, సందడిని ఒక అవాంఛనీయమైన దురదృష్టకర సంఘటనగా పేర్కొనవచ్చును.

ఇప్పుడున్న మన తెలుగులిపిని సంస్కరించి యీ సంస్కరణ సంఘము నిర్మించిన అక్షరములు వికారముగా నున్నవి. సంస్కరణను పొందిన అక్షరములు సౌందర్యమును పూర్తిగా కోల్పోయినవి. ఈ సంస్కరణమువలన మన భాషలో కొన్ని అక్షరములు తగ్గునని సంఘము వారి అంచనా. తగ్గిన అక్షరములకు వేరే గుర్తులను యేర్పాటు చేసినారు. ఈ గుర్తులను చేర్చినచో వర్ణమాల అంతూపొంతూలేక గందరగోళముగా మారుచున్నది. సంస్కరణము పేరుతో, మార్పు పేరుతో జరుగుచున్న యీ తతంగము విచిత్రముగానున్నది. శతాబ్దాలనుండియు తెలుగు లిపిలో మార్పులు జరుగుచున్నవి. నన్నయగారి నాటి తెలుగు భాషా స్వరూపము తిక్కన్నగారి కాలము నాటికి అనేకమైన పరిణామాలకు లోనైనది. మార్పుచెందకుండా, సంస్కరణము జరుగకుండా తెలుగు లిపి యెన్నడును లేదు. కాని యీ సంస్కరణము ప్రభుత్వాలు నియమించిన పండిత సంఘాలు చేయలేదు. అది సహజముగా వచ్చిన మార్పు. సహజముగా వచ్చిన సంస్కరణమే సజీవమైనది. అంతేకాని నలుగురైదుగురు పండితులు ఒకచోట కూర్చొని లిపిని మార్చివేసినచో ప్రజామోదము లభించదు. ఇది కృత్రిమమైన సంస్కరణము. ఇట్టి కృత్రిమమైన సంస్కరణము ప్రజల వాడుకలోనికి వచ్చుట సులభసాధ్యమైన విషయముగాదు. ప్రస్తుతమున్న మన తెలుగు లిపి ప్రశస్తమైనదని హోల్డేన్ వంటి పాశ్చాత్య భాషా వేత్తలు తమ అభిప్రాయములను వెల్లడించియున్నారు.

కన్నడ భాషతో కలిపి యిప్పుడుఏకలిపిని రూపొందించుకోవలసిన అవసరము యేమున్నది? రెండు భాషలకు ఏకలిపి యేర్పడినంత మాత్రమున భావసమైక్యత కలుగజాలదు. జాతీయ సమైక్యతయే యీ ఏకలిపి ప్రయత్నాలకు ప్రాతిపదిక అయినచో రెండు భాషల రెండు ప్రాంతాలతో సరిపోదు. భారతదేశము మొత్తమునకే ఏకలిపిని రూపొందించవలసియుండును. యావద్భారత స్థాయిలో ఏకలిపి రూపొందినపుడే మనము ఆశించుచున్న జాతీయ సమైక్యతకు దోహదము కలుగ గలదు. అందువలన నిరర్థకమైన యీ కన్నడ—తెలుగు భాషల ఏకలిపి ప్రయత్నాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సత్వరముగా విరమించుకొనుట వివేకవంతముగా నుండగలదు. నిష్ప్రయోజనమైన యీ ఏకలిపి ఉద్యమము కేవలము అపహాస్యముపాలు కాగలదనుటలో యెట్టి సందేహమును లేదు. తెలుగు ప్రజలు కృత్రిమమైన యీ ఏకలిపి ప్రయత్నాలను యెంతమాత్రమును హర్షించజాలరు గనుక రాష్ట్ర ప్రభుత్వము యీ ఏకలిపి ఉద్దేశ్యానికి స్వస్తిచెప్పగలదని ఆశించుచున్నాము.

పట్టాభి పేరిట మెడికల్ స్కాలర్‌షిప్

ఆంధ్ర యూనివర్సిటీలో ఏర్పాటు

హైద్రాబాదు, జన 15

ప్రముఖాంధ్ర కాంగ్రెసు వాయకుడు మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు నగు కీ.శే. డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి పేరిట ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఒక మెడికల్ స్కాలర్‌షిప్పు ఏర్పాటు చేయబడగలదు.

డా॥ పట్టాభి కుమారులు శ్రీ వి. వెంకటరత్నం, శ్రీ వి. రాధాకృష్ణ యిందు నిమిత్తం విరాళముగా ఇచ్చిన 10 వేల రూపాయలను ఆంధ్ర యూనివర్సిటి సిండికేటు స్వీకరించింది.

పోలింగ్ సమయం నిర్ణయం

హైద్రాబాదు, జన 16

ఫిబ్రవరిలో జరిగే జనరల్ ఎన్నికలకు సమయం నిర్ణయించబడింది. పోలింగ్ నిర్ణీత తేదీల్లో ఉదయం 8 నుండి సాయంత్రం 6వరకుజరుగుతుంది.

దేశ క్షేమానికి పాటుపడేది కాంగ్రెసుఒక్కటే

నల్గొండ ఎన్నికల ప్రచారోద్యమాన్నారంభిస్తూ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ఉద్ఘాటన

నల్గొండ, జనవరి 15

"దేశక్షేమానికై పాటుపడగల పార్టీ కాంగ్రెస్ ఒక్కటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల ప్రణాళికాంశాలను జిల్లాలోని స్త్రీ పురుషులకు తెలియజేయాలి" అని జనవరి 11న నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారోద్యమాన్నారంభిస్తూ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అన్నారు.

నమాజేళమునకు నల్గొండ జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు

కాంగ్రెస్ కార్యకర్తలు మిక్కిలి ఉత్సాహంతో పనిచేస్తూ రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులను యెదుర్కొనుటకు సిద్ధంగా యున్నట్లు తానీ మధ్య జరిపిన పర్యటనల సందర్భంగా గమనించానని శ్రీ లక్ష్మణ్ తెలియజేశారు.

కమ్యూనిస్టులు బూటకపు హామీలను యిస్తూ, దొంగ తిరుగుడు మార్గాలవలంబిస్తున్నందున ప్రజలకు ఆ పార్టీపై నమ్మకంలేకుండాపోవుచున్నదనిమంత్రి శ్రీకొండా లక్ష్మణ్ చెప్పారు.

ప్రస్తుతం కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ ఉద్దేశాలను యింటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని, సమావేశాలు, యితర కార్యక్రమాల ద్వారా గూడ సిద్ధాంతాలను ప్రజలకు నచ్చజెప్పాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ కార్యకర్తలు తమవ్యక్తిగత విభేదాలను విస్మరించి సంస్థ బాగుకై హృదయ పూర్వక కృషి చేయాలని, నల్గొండ జిల్లా యెన్నికల ప్రచారభారం తనపైనున్నందున కాంగ్రెస్ విజయానికై తాను కూడా వీలైనంత సమయాన్ని వెచ్చిస్తానని శ్రీకొండా లక్ష్మణ్ చెప్పారు.

హిందీ భాషాభివృద్ధికి రాష్ట్ర పథకం

హైదరాబాదు, జన 15

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హిందీ భాషాభివృద్ధికి ఒక పథకమును రూపొందించినది. హిందీకిమరో 3పీరియిడ్లనుపెంచిం చాలని పరిశీలించబడుతున్నదని తెలుస్తున్నది. రాష్ట్రములోని వివిధ ప్రయివేటు సంస్థలచే నిర్వహించబడు హిందీ ఉపాధ్యాయుల శిక్షణ కోర్సులు అంతటి ఒకే విధానంఉండునట్లుకూడా తలపెట్టబడుతున్నది. 1961-61 సంవత్సరమునుండే ప్రభుత్వ పరీక్షలకమిషనర్‌చే ఒకే పరీక్షా విధానము అవలంభించవలసి యుండెను. కాని దానిని 1962-63 సంవత్సరమునకు వాయిదా వేసినది.

ఏడు సంవత్సరాలకోర్సుగుసంపూర్ణ ప్రాథమిక విద్యా నిలబస్ ననుసరించి ప్రాథమిక పాఠశాలలోహాల్వ తరగతి నుండి హిందీ బోధన చేయుటకు 1962-63 సంవత్సరమునుండి నిర్ణయించబడినది. (ఎ.ఎన్.ఎస్.)

అంగోలా ప్రముఖ నాయకుడు డా॥ నెటో

పోర్చుగీసు జైలులో ప్రమాద పరిస్థితియందున్నట్లువార్త

లండన్, జన 15

అంగోలా ప్రముఖ నాయకుడు, కవి అయిన డా॥ అగొస్టినో నెటో లిస్బన్ సమీప అల్జుబె కారాగారమందు ప్రమాదపరిస్థితిలో నున్నాడని ఇచటికందిన సమాచారంవల్ల తెలిసింది.

1954 లో మొదటి పర్యాయము అరెస్టు చేయబడినతర్వాత రెండేండ్లకు డా॥ నెటోకు క్షయ వ్యాధి సంక్రమించింది. అతర్వాత 1960 లో ఆయనను అంగోలానుండి కేప్‌వర్డే ద్వీపానికి తరలించారు. గత అక్టోబర్ లోపోర్చుగల్ కృతీసుక రాలడ్డాడు.

పోర్చుగీసు ప్రభుత్వం వైద్య సదుపాయాలను కలిగించ లేదు. మీదు మిక్కిలి సక్రమ ఆహారం లేకుండుట వల్ల ఆయన పరిస్థితి పూర్తిగా విషమించిందని తెలియుచున్నది.

తూపురాన్‌లో ముసుగు దొంగల చోరీ

తూపురాన్, జన 15

తూపురాన్‌లో చందా చంద్రయ్య అను వ్యక్తి ఇంట ఆర్గురు ముసుగుదొంగలు బ్రాంలతో ప్రవేశించి బెదిరించి ఆడవారి వంటిమీది నగలు, బంగారు వస్తువులు దోచుకు పోయారు. యీ సంఘటన శివ రేరి అర్ధరాత్రిజరిగింది.

దొంగలు గోడలెక్కి పైకప్పుకు కన్నంచేసి అందుండి లోనికి దిగారట.

వరంగల్లులో మూడవ అఖిల భారత స్కౌట్లు, గైడ్ల మూడవ శిబిరము ముగింపు ఉత్సవానికి ప్రిన్స్ ముకరంజా అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీల కలయిక

ఫిరంగిపురం నియోజకవర్గంలో వాతావరణం

హైద్రాబాద్, జనవరి 15

రాష్ట్రోద్ధికమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి పోటీచేస్తున్న ఫిరంగిపురం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీలు చేతులు కలిపాయి. అక్కడ ఎన్నికలప్రచారానికి బయలుదేరుతున్న జీవుశాస్త్రమీద కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీల పతాకాలు రెండూ ఎగురుతున్నాయని ఆ ప్రాంతములో పర్యటించి వచ్చిన భారతీయ జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు తోషీ తెలిపారు.

ఈరకంగా కమ్యూనిస్టుపార్టీవారు, స్వతంత్రపార్టీవారూ చేతులు కలపడం వల్ల రెండు పార్టీలకూ ఆశయాలుగాని ఒక విధానముగాని ఏమీలేనట్లు తేలుతున్నదని ఆయన నిన్న విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నంతగా కులతత్వము మరెక్కడాలేదని ఈ కులతత్వానికి కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలుకూడా లోబడిపోవేనని ఆయన ప్రస్తావించారు.

భారతీయ జనసంఘము ఇటువంటి పాటికి అతీతమంటూఆంధ్రప్రదేశ్‌లో 115 గురు శాసనసభకు 12 గురు లోకసభకు జనసంఘము తరఫున పోటీచేస్తున్నారని ఆయన తెలియ జేశారు.

జాతీయ జీవన తేజోరాశి

వివేకానందుడు

శత జయంత్యుత్సవ సభలో జోహార్లు

హైద్రాబాదు, జనవరి 15

భారతీయ రచయితల సమితి భాగ్యనగర్ శాఖ ఆధ్వర్యమున నల్లకుంటలోస్వామి వివేకానంద హైస్కూలునందు వివేకానంద జయంత్యుత్సవసభ 12 వ తేదీన జరిగింది. సభకు శ్రీ చలమచర్ల రంగాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ జగన్ భారతీయ రచయితల సమితిని పరిచయం చేశారు.

అధ్యక్షులు శ్రీ చలమచర్ల రంగాచార్యులు సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు:

"రెండుమూడు శతాబ్దాల దాస్య జీవనంతోఉజ్వల భారత చరిత్ర మరుగునపడింది. ఆత్మప్రత్యయం లేని దశ అది. ఉద్యమ సారధ్యం లేని దశ. ఆ దశలో కార్యరంగంలోకిదూకి భారత జాతీయతను. జాతీయ దృక్పథాన్ని నెలకొల్పటమే సిద్ధాంతంగా పెట్టుకొని మహనీయులు కొందరు పని చేశారు. ఆ దశలో ఉద్భవించిన మహనీయుడే వివేకానందుడు. ఒక రెండు మూడు సంవత్సరాలలో మనంచాలా జయంత్యుత్సవాలు జరుగగా చూస్తున్నాము. "స్థితి పృథివ్యా ఇవ మానదండః" అన్నట్లు నిజంగా వారివారి మహనీయ జీవితాలు మన ప్రగతికి కొలగర్రత్తగాఉండి మనమెంత ప్రగతి చెందామో తెలియజేస్తవి.

జాతీయ దృక్పథం, జాగృతికేవలము భౌతికమైన జాగృతిగా కొందరను కోవచ్చు. ఆత్మగౌరవం లేని భౌతికమైన జాగృతివల్ల సంపూర్ణమైన పురుషుడవుకాడా? అలాగే ఏ జాతి అయినా ఆత్మ విషయంలో జాగృతిలేకపోతే మస్తిష్కం శూన్యం అవుతుంది. దానివల్ల లోకానికి ఉపకారం ఏ నాడూ జరగదు. శరీర సంస్కారం ఉండవలసిందే. కాని దీని కంటిమిన్నగా ఆధ్యాత్మిక ప్రబోధం ఉండాలి. ఇదే జాత్యుద్ధారకమైంది. శ్రీ రామకృష్ణ వివేకానందు లీమార్గాన్నే నడిచింది. ఈమార్గములో అనుయాయులు తక్కువగా ఉంటారు. ఆచరించి చెప్పవలసిందిది; ఆచరించటం ఎంతోకష్టం. తను ఆచరించి ఇంకొకళ్ళను ఈ మార్గానికి మరల్చుకోటానికి ఎంతో క్రమ కావాలి"

"రచయిత పెద్ద బాధ్యత కలవాడుగా చెపుతాడు. రచయిత సాధారణ వ్యక్తికంటె కొంత ప్రమాదకరమైన వ్యక్తి. ఏది భావిస్తాడో అది అతనిస్వరూపం పొందుతుంది. అందువల్ల రాబోయేతరతరాలవాళ్ళు చెడిపోవడమో బాగుపడటమో జరుగుతుంది. భారతీయ రచయితల సమితి భారతీయత్వం ప్రధానంగా గలిగిన రచయితలతో కూడి ఉన్నది. భారతీయ సంస్కృతి వైశిష్ట్యంవల్ల అభ్యుదయకారియే అవుతాడు రచయిత. అందుకే భారతీయ దృక్పథం ప్రధానముగా పెట్టారీ సమితివారు అని శ్రీ రంగాచార్యులు ప్రస్తావించారు.

తరువాత శ్రీ ఓగేటి అచ్యుతరామశాస్త్రిగారు ఇలా ఉపన్యసించారు:

"స్వామి వివేకానందు లోక బోట అన్నమాట ఇది మురుగు గుంటలో పడి బతికే దోమలవలె మానవులు పూర్తిగా తామసస్థితిలో ఉన్నారు. సాత్విక స్థితిని కొందరు మాత్రమే అందుకోగలుగుతారు. కనుక అందరికీ అందుబాటులో గలిగి జీవ గుణాత్మక రాజమార్గాన్ని ప్రబోధించుమన్నారు. ధర్మాధర్మాల సంఘర్షణ, దాని ఫలస్వరూపమే చరిత్ర అనేచరిత్ర సాధారణ నిర్వచనాన్ని శ్రీ వివేకానందులు ఆత్మ విశ్వాసం కలిగిన మానవుల చరిత్రయే దేశచరిత్ర అని మార్చటం ఎంతో సమంజసంగా ఉంది. "ఆయన ప్రతిమాటను ఒక సూత్రంగా స్వీకరించవచ్చు స్త్రీలు చదువుకోవాలనీ, భారత నారికి సీతా, సావిత్రి, దమయంతి గూర్చి బోధించ నక్కరలేదనీ, ఆతత్వం వారి నరనరాలలోనూ ప్రసరిస్తున్నదని వారు కూడా గార్గి, మైత్రేయివంటి విద్యావంతులు కావాలన్నారు విధవా వివాహాలు బాల్య వివాహాలు నిరసించాడు, నేటి విద్యా విధానంలో సంపూర్ణమైనసంస్కరణలు వాంఛించాడు. ప్రతి భారతీయుని కోసం పరితపించాడు. నా దేశములో ఒక కుక్క పరితపించినా దానికోసమై మరణిస్తానుఅంటూ ఆర్థికసూత్రాలకు, ఆకలిమంటలకు ఆధ్యాత్మిక స్థాయిలో అంతమైన రూపాన్ని యిచ్చాడు.

ఆర్థికవిధానానికి మూలసూత్రము త్యాగమని చిత్రంగాప్రతిపాదించాడు. నాప్రణాళికలో సంస్కృత భాషా ప్రచారం కూడా ఒకటన్నాడు. ప్రపంచ పరిణామాలను పరిశీలించటానికి ఇంగ్లీషు భాషను అభ్యసించి తీరవలసిందేనన్నాడు ఒక రూపాయి ఖరీదు చేసే ఇజ్వాకులనాటి మగ్గంతో గజము ఎనిమిది రూపాయలుఖరీదుచేసేసిలుకు గుడ్డను నేయగలిగినభారతీయులు పారిశ్రామికంగా వెనకబడినందుకంతగానో విపంచిందాడు. ఆముదం దీపం క్రింద, చింకిచాపపైనకూర్చొనిమహాజ్ఞాన ఆధ్యాత్మిక గ్రంథాలు రచించగలిగిన భారతీయులు సాధించలేనిదేమిటన్నాడు. విదేశీయుల్ని తమ మత ప్రచారానికి ఆహ్వానించాడు. ఆ క్రైస్తవమత ప్రచారానికే ఈ దేశము లోకల్యాం లిగించాడు. ప్రతి సమస్యను మర్మస్పర్శగూడినపరిశీలనచేశాడు. ప్రతి సమస్యను ఇంత కూలంకషంగా చర్చించి ప్రజలకర్థమయ్యే రీతిలో వ్యక్తీకరించినమహనీయులు కనపడరు. అతని ఆశయాలకనుగుణముగాభారత రాజ్యాంగరచనచేస్తేజగద్గురు శంకరులకలెందుకు ఫలించవు? "భారతేతిహాసాలు మినహా. మిగిలిన మహావ్యక్తులలో ఆదిశంకరులు, బుద్ధభగవానులు స్వామివివేకానందులు ఒక సరసనచేర్చతగినవారు

అతనితోక్రొత్త ప్రకారం అతనివంటి వ్యక్తులు పదిమంది, ఆ పదిమందికినహాయంగా ప్రచండమైనఆత్మవిశ్వాసంతో ఆత్మాహుతి చేయగల వెయిమంది, ఆ వేయిమందిచే నడపబడే ఒక మహోద్యమంలో ఒక లక్షమంది వ్యక్తులు నిలబడి ప్రగతికి గలసిచేసే సంఘటిత సామూహిక ప్రయత్నం జరిగిన వాడు భారతజాతి మహోన్నత దశనుపొందిశ్రీస్వామివివేకానందులుకన్నకలలుఫలిస్తాయి".

తరువాతస్వామివివేకానందప్రశంస జరిగింది. శ్రీయుతులు తంగిరాల ఆంజనేయశాస్త్రి, మురళీధర్, కోణార్క, అరవిందాల విశ్వం, గాదేవల్లి కిక్కుచేశ్వరరావు కావ్యగానము చేశారు.

గిజెంగాలొంగుబాలు

శనివారం లియొపాల్డువిల్ రాగలనని అదౌలాకు సందేశం

లియొపాల్డువిల్, జనవరి 15

కాంగో ఉపప్రధానిఆంటొనీ గిజెంగా తాను శనివారంనాడు లియొపాల్డువిల్‌కు చేరి తన ఉపప్రధాని పదవిని స్వీకరిస్తానని కాంగో ప్రధాని అదౌలాకు నేడు ఒక సందేశం పంపాడు.

గిజెంగా దాదాపు మూడున్నర మాసాలుగా స్టేన్లివిల్ లోఉంటూ కాంగో కేంద్రప్రభుత్వాదేశాల్ని ధిక్కరిస్తూ స్వతంత్రిస్తున్న విషయం పాఠకులెరిగినదే. లియొపాల్డువిల్ రావాలని కాంగో పార్లమెంటు ఆదేశించినప్పటికీ గిజెంగా వ్యతిరేకించడంతో జనరల్ లుండులా సేనలతోవెళ్ళి గిజెంగాను అరెస్టు చేయాలని ఆదేశించబడింది కూడా.

ఈ ఆదేశం ప్రకారం జనరల్ లుండులా సేనలతోవెళ్ళి గిజెంగా భవనాన్ని చుట్టుముట్టాడు. దాదాపు అరగంటసేపు యుద్ధంసాగింది: ఆ పిమ్మట గిజెంగా భవనాన్ని కాపాడుతున్న 85 గురు సైనికులు లొంగిపోయారు ఈ సమరంలో ఇద్దరు చనిపోయారట.

గిజెంగా దాదాపు లుండులాకు బందీకాకున్న పరిస్థితిలోనే తాను శనివారంనాడు లియొపాలువిల్ రానున్నట్లు అదౌలాకు సందేశం పంపాడు. అయితే అతడు నిజంగానే లియొపాల్డువిల్ రాదలుస్తున్నాడో లేక కాంగోలో నాయకులకు ఆలవాటుగా వరిగిమించిన నాటకంవంటి నాటకమే కాగలదో తెలియదు.

మరికొందరు కమ్యూనిస్టు అభ్యర్థులు

విజయవాడ, జన 15

భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ కమిటి వచ్చే ఎన్నికలకు నేడు యీ దిగువ అభ్యర్థులను మరి కొందరిని ప్రకటించింది:

వెలగా వీరభద్రరావు-ఎలమంచిలి, ఎస్. రామారావు-అల్లవరం (రి), కొండగంటి వెంకటేశ్వరరావు-నరసరావుపేట, స్వామి-పెద్దపల్లి (రి), జి. మురళీధరరావు-మంథెన.

కె. వెంకటేశ్వరరావు- (స్వ-కావట్ల), ఎ. కృష్ణారెడ్డి (సోష-కరీంనగర్)లను బలపరచడానికి కూడా నిర్ణయించబడినది.

జాతీయ యువక సంఘం

జనగామ, జనవరి 16

జాతీయ యువక సంఘము నాగపురిలో ఈనెల 2 వ తేదీన శ్రీ వి. భాస్కర్ రెడ్డి జా॥ యు. సం. అ. గారి కరకమలములచే ప్రారంభింపబడినది.

జి యాదగిరిరెడ్డిగారు ప్రెసిడెంటుగాను, జి. సత్యనారసింహ్మా రెడ్డిగారు సెక్రెటరిగాను, వి. రామచందర్ గారు ఉపాధ్యక్షులుగాను, ఎస్. యాదగిరి గారు జాయింట్ సెక్రటరీగాను ఉప్పల రామకృష్ణయ్య కోశాధ్యక్షులుగాను ఎన్నికయిరి.

యీదిగువ పది మంది కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనబడిరి:

జి. గోపాల్ రెడ్డి, జి వారాయణ రెడ్డి, ఎస్. ఖాసు, చేర్యాలబాలయ్య, సి. బాలయ్య, పి లసుమయ్య, ఉప్పల విశ్వయ్య, మక్‌దుం బాకన్, డి. భూమయ్య, జె రామయ్య.

హైద్రాబాదు-ఎ

బుధవారం జనవరి 17

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీతశిక్షణ, 7-30 బుర్డి లక్ష్మి నాయుడు, 8-00 ఆం-వా, 8-15హిం-వా 8-3 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగపటి దీప్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము, 1-30 మానిక్ రావ్ రాయ్‌చూర్ కర్: ఖయాల్, 1-50 తె-వా, 2-00హైదరాబాద్ బి వలె, 2-10ఆ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమం (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30ప్రసార సమాప్తి.

రా॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం, 1-30 ఎమ్. డి. ఖాసిం సాహెబ్: క్లారినెట్, 1-50తె-వా, 2-00వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7.45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 ఎన్.ఎస్. శ్రీనివాసన్: వేణువు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 బుర్డి లక్ష్మి నాయుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటక గీతాలు శతపత్ర సుందరి, 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం, 1-30 ఎమ్. డి. ఖాసిం సాహెబ్: క్లారినెట్, 1-50తె-వా, 2-00వాతావరణ సూచన, ప్ర

కాపుగల్లు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

హుజూర్‌నగర్, జన 15

హుజూర్‌నగర్ నియోజక వర్గం కోదాడు తాలూకా కాపుగల్లు గ్రామములో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశము 8వ తేదీన ఏర్పాటు చేయబడినది. సమావేశమునకు ఆంధ్ర ప్రదేశ్ అబ్కారీ కుటీర పరిశ్రమల అమాత్యులు శ్రీ కొండాలక్ష్మణ్ నల్లగొండ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గాయం సీతారామ్ రెడ్డి నియోజక వర్గ అభ్యర్థి శ్రీ ఎ. వాసుదేవరావు యం పి శ్రీ కోటిరాం హుజూర్ నగర్ నియోజకవర్గపు ముఖ్య కార్యకర్తలు 800 మంది పాల్గొని త్వరలో జరుగనున్న జనరల్ ఎన్నికల కొరకు నియోజకవర్గం పరిస్థితిని సమీక్షించి కార్యకర్తలందరు చిత్తశుద్ధితో కాంగ్రెస్ సంస్థను గెలిపించుటకొరకు ఏకగ్రీవ నిర్ణయాన్ని తీసుకున్నారు.

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి ఉపన్యసిస్తూ కార్యకర్తలందరు ఐక్యతగా కలసిమెలసి పని చేస్తే యీసారి జనరల్ ఎన్నికలలో మన జిల్లాలో కాంగ్రెస్ పార్టికి మెజారిటీ స్థానాలు సంపాదించగలమని విశ్వాసము తమకు కలదన్నారు. గత ఎన్నికలలో ప్రతిపక్షపార్టీ గెలుపొందిందంటే ప్రజలను వారు మోసపుచ్చుట మాత్రమే కాని మరేమి కాదన్నారు. ఈసారి ప్రజలు కాంగ్రెస్‌సంస్థ చేసిన, చేస్తూ ఉన్న సేవ మహాస్తవముగా గుర్తించి యున్నారు కాబట్టి కాంగ్రెస్ అధిక మెజార్టీతో గెలువగలదు కావున కార్యకర్తలు నేటి నుండే పని చేయుటకు నిశ్చయించుకోవాలన్నారు.

మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఉపన్యసిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు గతంలో సాధించిన విజయాలను వివరించారు. మూడవ ఎన్నికలు, మూడవ ప్రణాళికల ప్రాధాన్యతను వివరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు దీక్షతో పనిచేసిన యెడల నల్లగొండ జిల్లాలో మెజార్టీ స్థానాలు పొంది జిల్లా కీర్తిని పెంపొందించగలమన్నారు. కమ్యూనిస్టుపార్టీ జాతీయ వ్యతిరేక విధానమును విమర్శిస్తూ మన జాతీయ జీవన విధానముపై వారికి ఎలాంటి శ్రద్ధాసక్తులు లేక ఎప్పుడు యితర దేశాల ఆదేశాల కొరకు ఎదురుచూస్తూవుండే వీరు మన ప్రజలకు ఏమాత్రము సేవ చేయలేరని మనప్రజల కష్టసుఖాలలో భాగస్వామిగా కాంగ్రెసు సంస్థ మన కార్యకర్తలు మాత్రమే సేవచేయుచుండిరని అన్నారు.

నియోజకవర్గపు అభ్యర్థి శ్రీ ఎ. వాసుదేవరావు కార్యకర్తలకు ఎన్నికల శిక్షణా విధానమును ప్రారంభించి బాధ్యతలను గుర్తింపజేసినారు.

కాం కాం అధ్యక్షులగు శ్రీ జి. సీతారామ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపినారు.

అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చమత్కారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్టరాయిలు

స్వస్తిక్ అయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

ప్రకటన

కోల్‌సైట్ కొనుగోలు దార్లందరికి

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరములలోని అన్ని కోల్‌సైట్ డిపోలలోను మరియు దిగువ అడ్రసునందు మా "కోల్‌సైట్" ప్రాడక్ట్సు లభించునని ఇందుమూలమున మా ఖాతాదార్లందరకు తెలియజేయుచున్నాము. 500 కిలోగ్రామ్స్ ఆర్డర్లన్నియు కొనుగోలుదార్ల డిపోలు లేక గృహములవద్ద డెలివరీ యివ్వబడునని తిరిగి ప్రజలకు తెలుపుచున్నాము.

పొగనిచ్చు వస్తువులను కోల్‌సైట్‌లో మిశ్రమము చేయుచున్నట్లు మరియు కల్తీలేని ప్రాడక్ట్సు లభించుట కష్టమవుతున్నట్లు కొంతమంది ఖాతాదార్లనుండి ఫిర్యాదులు వచ్చినవి.

పై విషయమున ఏవయిన ఫిర్యాదులు వుండేయెడల అట్టి వాటిని వెంటనే మాకు తెలియజేయ గోరుచున్నాము.

లోకాంపరేటివ్ కార్బొనైజేషన్ ప్రాజెక్టు ప్లాంట్

రీజనల్ రిసర్చ్ లేబొరేటరీ,

హైద్రాబాద్-9.

జాతీయ ఉచిత వేతనాలు

ఆంధ్రప్రదేశ్‌కు 163 కేటాయింపు

హైదరాబాదు, జనవరి 15

భారత ప్రభుత్వ జాతీయ ఉచిత వేతనాల పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌కు 163 వేతనాలు కేటాయించబడినవని తెలిసింది.

163 ఉచిత వేతనాలలో పోస్టు మెట్రిక్ విద్యార్థులకు 116, పోస్టు ఇంటర్ విద్యార్థులకు 31, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 16 ప్రత్యేకించబడును.

ప్రజ్ఞావంతులయిన విద్యార్థులు కేవలము పేదరికము వల్ల ఉన్నత విద్యకు స్వస్తి చెప్పకుండా సహాయపడేందుకై జాతీయ ఉచిత వేతనాల పథకము రూపొందించబడింది వర్గాల వారి కేటాయింపు యీ క్రింది విధముగా వుంది.

హయ్యర్ సెకండరీ మల్టిపర్పస్: ఆంధ్రి (4), తెలంగాణ (10); హయ్యర్ సెకండరీ: తెలంగాణ (2); ఎస్. ఎస్. ఎల్. సి. (77); మెట్రిక్యులేషన్ (8); ఆంగ్లోఇండియన్ సెకండరీ స్కూలు లివింగ్ పరీక్ష, మద్రాసు (2); పి. యు. సి: ఆంధ్రి (16), వెంకటేశ్వర (1), ఉస్మానియా (8); పి.పి.సి. ఆంధ్రా (8); వెంకటేశ్వర (8); ఉస్మానియా (5); పోస్టు గ్రాడ్యుయేట్: ఆంధ్రి (11); వెంకటేశ్వర (2), ఉస్మానియా (8).

.....

బ్రిటన్‌నుండి పశ్చిమ జర్మనీ ఆయుధాల కొనుగోలు

20 మిలియన్లనుండి 88మిలియన్ల స్టెర్లింగులకు పెంచుఉద్దేశం

బాన్, జనవరి 15

పశ్చిమ జర్మనీ బ్రిటన్ నుండిప్రస్తుతం 20మిలియన్ స్టెర్లింగుల విలువగల ఆయుధాలనుకొనుచున్నది. ఈకొనుగోలును వచ్చే రెండు సంవత్సరాలలో 88 మిలియన్ స్టెర్లింగులకు పెంచుటకు పశ్చిమ జర్మనీ నిర్ణయించుకున్నదని విశ్వసనీయంగా తెలిసింది.

పశ్చిమ జర్మనీ కోరిన ఆయుధాలను, పరికరాలను బ్రిటన్ సరఫరా చేయగలిగినచో యీ పెంపుసాధ్యమని ఛాన్సలర్ డా॥ అడెనోవర్ స్పష్టీకరించాడు.

ఆస్ట్రియాకు భారతీయ వస్తువుల ఎగుమతి

ఆస్ట్రియా ప్రభుత్వ అంగీకృతి

న్యూఢిల్లీ, జన 15

మాజీ భారత ఆర్థిక వ్యవహారాల కమీషనర్ జనరల్ ఆస్ట్రియా అధికారులతో జరిపిన సంప్రదింపుల ఫలితముగా కొన్ని భారతీయ ఉత్పత్తులను 1962 సంవత్సరాంతమువరకు ఆస్ట్రియాకు ఎగుమతి చేయుటకు అంగీకారము కుదిరిందని తెలుస్తున్నది

ఉన్ని పారిశ్రామిక కేంద్ర సహకారసంఘం

ఉన్నిపరిశ్రమాభివృద్ధికి చేయుచున్న కృషి

హైద్రాబాద్, జనవరి 15

భారత దేశమంతటికన్నా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్ని పారిశ్రామికులు అధికము వివిధ రకాల ఉన్ని నేతలో 1.36 లక్షల మందికి పని కల్పించు 84000 ఉన్ని నేతమగ్గాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నవని అంచనా వేయబడింది.

ఇతర రాష్ట్రాలతో పోల్చిచూచిన గొర్రెజాతిగూడ ఆంధ్రలోనే అధికం. ఈమధ్య జరిగిన లెక్కల ప్రకారము రాష్ట్రములో 78.43 లక్షల గొర్రెలు ఉన్నాయని, వాటినుండి 54.5 లక్షల ముడి ఉన్నిసాలినాశిస్తుందని తేలింది.

కంబళ్లు, ఫ్లాంకెట్లు, రగ్గులు, శోరాలు ముఖ్యముగా ఆంధ్రలో తయారగును. విల్లమ్ముతో ముడి ఉన్నిని శుభ్రపరచి తొడ కదుళ్లతో నూలువడకి షటల్ మగ్గాలు, ఫ్లయి మగ్గాలపై కంబళ్ళు చేస్తారు.

ఉన్ని పరిశ్రమను అభివృద్ధిపరచి, పారిశ్రామికులకు సదుపాయ కల్పిస్తూ మేలురకము ఉన్నిగుడ్డలను తయారు చేయించి, విక్రయాన్ని పెంపొందించుటకు 1955లో ఉన్ని పారిశ్రామిక కేంద్ర సహకార సంఘ మేర్పాటు చేయబడింది. ఈ సంఘము యెన్నో విధాల ఉన్నిపారిశ్రామికులకుసహాయపడుచున్నది.

కేంద్ర సంఘానికింతవరకు ప్రభుత్వమునుండి 10లక్షలకు పైగా గ్రాంటు లభించిందని తెలిసింది. సంఘాధ్వర్యమున నేత పరికరాలుకొని ప్రాథమిక సంఘాలకు సరఫరా చేస్తారు.

కంబళ్ళు మొదలగు ఉన్ని వస్తువుల సరఫరాకు వైద్యాలయాలు, మునిసిపాలిటీలు మొదలగువాటినుండి కేంద్ర సంఘము టెండర్లనుకూడ ఆంగీకరిస్తుంది. ప్రాథమిక సంఘాలనుండి ఉన్నిదుస్తులనుకొని విక్రయం చేస్తుంది. సంఘాధ్వర్యమున 4 ఇంటర్నల్ విక్రయ డిపోలు, ఒక కేంద్ర డిపో నడపబడుచున్నవి. 8 అంతర్ రాష్ట్రీయ విక్రయ డిపోలుకూడ ఉన్నాయి.

ఖాదీ, గ్రామోద్యోగ పరిశ్రమల సంఘము, అఖిలభారత చేనేత సంఘం కూడ ఉన్ని పారిశ్రామిక కేంద్ర సంఘానికి గ్రాంటులు నిచ్చినవి.

జనవరి 17న రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశం

నూతన స్కేళ్ళవల్లఉత్పన్నమైన సమస్యల పరిశీలనకు నిర్ణయం

హైద్రాబాదు, జనవరి 8

జనవరి17నఉదయము9-30 గం॥కు మహబూబియా బాలికల ఉన్నత పాఠశాల, హైద్రాబాదులో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశమై 1962 సంవత్సరానికి కార్యవర్గమును ఎన్నుకోగలదు.

ఈ సందర్భమును పురస్కరించుకొని, కౌన్సిల్ సమావేశారంభములోనే విద్యాశాఖ డైరక్టరుగా పదవీ విరమణ గావించిన డా॥ఎన్. రాంలాల్‌కు వీడ్కోలు ఆయన స్థానే డైరక్టరుగానియమింపబడినడా॥ వి.సి. వామన్ రావుకుస్వాగతంయివ్వబడును.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులందరు సమావేశ స్థలము యొక్క మార్పును గమనించి 16జనవరి, 1962 సాయంత్రము పరకే హైద్రాబాదు చేరుకొనవలసిందని ప్రధాన కార్యదర్శి సి. రామయ్య విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కౌన్సిల్ సమావేశములో ప్రత్యేకంగా కరువులత్తెము జీతముతో విలీనముచేస్తూ ప్రభుత్వము వెలువరించిన ఉత్తరువులవల్ల ఉత్పన్నమైన తెలంగాణా ఉపాధ్యాయుల సమస్యలు చర్చించబడును. కొత్త జీతాలస్కేళ్లకు నిర్ణీత తేదీలోగా అప్షన్ ఇవ్వనివారు పాత స్కేళ్లలోనే ఉండిపోయినట్లు పరిగణింపబడుదురని ప్రభుత్వం యిటీవల వెలువరించినఉత్తర్వుల పట్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము నిరసనను తెలియజేయుచున్నది. ఇదిఉద్యోగులను భయభ్రాంతులను చేయుటకై ఉద్దేశింపబడినట్లున్నదని, ఉపాధ్యాయులు ఉత్తర్వులవల్ల ఆందోళన చెందరాదని, సంఘాదేశాలకై నిరీక్షించవలసిందని కార్యదర్శి ఒక పత్రికా ప్రకటన చేశారు.

బందరు నుండి స్వతంత్ర అభ్యర్థి పోటీ

బందరు, జనవరి 15

శ్రీ పెదపింగు లక్ష్మణరావు తన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ సభ్యత్వమునకు, పట్టణ కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్ష పదవికి, కాంగ్రెసు పార్లమెంటరీ సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చారు. బందరు శాసనసభ నియోజకవర్గము నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి పోటీచేయ దలచుకొన్నామ కావున పదవులన్నింటికి రాజీనామా ఇస్తున్నానని ఆయన చెప్పారు.

కిసాన్‌నగర్‌లో తొలి గ్రామీణ పారిశ్రామిక క్షేత్రం

(మా విలేఖరి)

నిజామాబాద్, జనవరి 15

రాష్ట్ర ప్రభుత్వము త్వరలో ఆర్మూరు తాలూకాలోని కిసాన్‌నగర్‌లో తొలి గ్రామీణ పారిశ్రామిక క్షేత్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తున్నది.

ఈ గ్రామీణ పారిశ్రామిక క్షేత్రం నిమిత్తం 25 ఎకరముల భూమి సేకరించబడినదని యీ క్షేత్రం హైద్రాబాద్-నాగపూర్ రోడ్డుమీద స్థాపించబడునని కూడా తెలుపబడింది.

ఈ పారిశ్రామిక క్షేత్రములో 25 యూనిట్లు ఉంటాయి. ప్రతి యూనిట్ వారు 55 వందల రూపాయలు డిపాజిట్ కట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పారిశ్రామిక క్షేత్రం ఏర్పాటు కావడం ఇదే ప్రథమం.

శ్రీ పాటిల్ రాక

నిజామాబాద్ సహకార చక్కెర ఫ్యాక్టరీ శంకుస్థాపన చేయుటకు ఈ నెల 18వ తేదీన కేంద్ర ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిజామాబాద్ రానున్నారు. మునిసిపాలిటీవారు పౌరసన్మానం జరుపుటకు నిశ్చయించారు. సభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఎస్. కె. పాటిల్ ఎల్లారెడ్డిలో 19 వ తేదీ ఉదయము ఒక బహిరంగసభలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

నిజామాబాదు జిల్లాలో స్వతంత్ర అభ్యర్థులు

నిజామాబాదుపార్లమెంటు నియోజకవర్గము నుండి స్వతంత్ర అభ్యర్థిగా పండిత ఎం. నారాయణరెడ్డి పోటీ చేస్తున్నట్లు తెలుస్తున్నది. జిల్లాలో అన్ని స్థానాలకు స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టుటకు తగుసన్నాహాలు జరుగుతున్నాయని త్వరలో ఒక సమావేశం ఏర్పాటు కాగలదనీ కూడా తెలుస్తున్నది.

బోధన్ నియోజకవర్గము నుండి స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ రాంగోపాల్ రెడ్డి నిజామాబాదు నియోజకవర్గము నుండి మాజీ మునిసిపల్ అధ్యక్షులు శ్రీ ఎ. కిషన్ దాసు పోటీచేయగలరట

శ్రీ అజయ ఘోష్ అంత్యక్రియలు

న్యూఢిల్లీ, జనవరి 15

గుండెపోటు వ్యాధివల్ల గత శనివారమునాడు ఆకస్మాత్తుగా చనిపోయిన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ కాయానికి నిన్నటిగమబోధ ఘట్టంలో అంత్యక్రియలు జరిగాయి. పార్టీ సీనియర్ సభ్యుడు శ్రీ ఎస్. వి. ఘాటే (మహారాష్ట్ర), ఢిల్లీ కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులు శ్రీ వై. డి. శర్మ, శ్రీ ఎ.సి. నందాలు చితికి నిప్పంటించారు.

ఢిల్లీలోని కమ్యూనిస్టు దేశాల దౌత్య ప్రతినిధులు, క్యూబా ప్రతినిధి యీ అంత్యక్రియలకు హాజరయ్యారు. తల్లి, సోదరుడు మంటూ ఫోన్ లు నిన్న ఉదయమే కాన్పూర్ నుండి ఢిల్లీ వచ్చారు.

శవాన్ని ఊరేగిస్తూ కొంపోవా నప్పుడు ఊరేగింపులో పాల్గొన్న రుని "అజయఘోష్ జిందాబాద్. కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్" అని నాయినాదాలు చేశారు.

హఠాత్తుగా ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాదు, జన 15

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న ఢిల్లీకి వెళ్ళారు. ఈఢిల్లీ ప్రయాణం అప్పటికప్పుడు ఏర్పాటు చేసుకొనబడింది.

శ్రీ సంజీవయ్య విమానంలోఢిల్లీకి బయలుదేరివెళ్ళేందుకుముందు నిన్ననే యిక్కడికి వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిని కలిశారని తెలుస్తున్నది.

హైకమాండు పిలుపుపైనే శ్రీ సంజీవయ్య ఢిల్లీవెళ్ళారని అక్కడి ఎన్నికల అనంతరం రాష్ట్ర వాయకత్వాన్ని గురించి శ్రీ సంజీవయ్య హైకమాండుతో చర్చించగలరని కూడా తెలుస్తున్నది.

నవ్యాంధ్రకళాకేంద్రం

(సీతాఫల మండి సికింద్రాబాదు)అధ్వర్యమున సంక్రాంతి పండుగ సందర్భమున నేటి సాయంత్రము 4 గం॥ లకు మహాకవి "గురజాడ శత జయంతి" సీతాఫల మండి ప్రభుత్వోన్నత పాఠశాలలో డా॥గిడుగువెంకట సీతాపతి అధ్యక్షతన జరుపబడును శ్రీయుతులుబోయిభీమన్న, తురగా కృష్ణ మోహన్ రావు, ధారధి. రంగాచార్యులుఎ.ఎల్. నరసింహారావు, షేక్. ఎం. మహబూబ్ మొదలగు వారు పాల్గొందురు. సాంస్కృతిక ప్రదర్శనలుకూడా జరుగగలవు.

తెట్టకుంట గ్రామంలో నిరాహార దీక్ష

సిరిసిల్ల, జన 15

సిరిసిల్లకు మూడు మైళ్ళ దూరములోగల తెట్టకుంట గ్రామమందు పోరంబోకు (సర్వేనంబర్ 97) లో పద్మశాలి కాలనీ 140 కుటుంబాల కొరకు నిర్మించే నిమిత్తం 1961 ఏప్రిల్‌లో అనుమతికై దరఖాస్తు పెట్టబడింది కాని ఈతేదీ వరకు దాని విషయం తేలలేదు.

కాంగ్రెస్ కార్యకర్త, ప్రజా సేవకుడు, హరిజనుడు శ్రీ పసుల లింగమయ్య యిందుకు నిరసనగా 10 వ తేదీ ఉదయము 10 గంటల 45 నిమిషములనుండి భూమిలో ఆమరణ నిరాహారదీక్ష పూనినారు.

ఇకపై దరిద్రం, ఆకలి పదాలు నిరర్థకాలు

సాధించిన ప్రగతిపై శ్రీ పి. రంగారెడ్డి వివరణ: తిమ్మరాజు చెరువు మరమ్మతు ప్రారంభం

హైద్రాబాద్, జనవరి 15

గిద్దలూరు తాలూకాలోని పోచుపల్లి గ్రామంలో తెగిపోయిన తిమ్మరాజు తటాకమును బాగుపరుచు పనికి ప్రణాళికా మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పాండు రంగారెడ్డి ఎం.ఎల్.సి. అధ్యక్షత వహించారు.

తెగిపోయిన ఈ చెరువు రూ. 54 వేల వలువగల 180 ఎకరాలకు నీటి పారుదల చేయుచుండెను. దీనిని బాగుపరచుటకు ప్రజలు ముందుకొచ్చి యుండిరి.

డి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. రామకృష్ణారావు మంత్రికి స్వాగతం చెబుతూ ఈ చెరువు ప్రాముఖ్యమును వివరించారు. వ్యర్థమవుతున్న 8 శాతం నీటిని ఆపుతుందని, వెనుకబడిన ప్రాంతాలకు లాభం కలుగుతుందని ఆయన అన్నారు. చిన్నతరహా నీటిపారుదల వసతులను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వము ఎక్కువశ్రద్ధ తీసుకొనుచున్నదని, రాయలసీమలో తెడిపోయిన తటాకములు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొనుచున్నదని అన్నారు. ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ తిమ్మరాజు ఈచెడిపోయిన తటాకానికి తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ ఒక నివేదికను చదివారు.

తరువాత శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల వసతులకై ఎక్కువ ధనము ఖర్చుపెట్టుచున్నదనీ, నాగార్జునసాగర్, తుంగభద్ర హైలెవల్ కెనాల్ మరియు వంశధారవంటి పెద్ద ప్రాజక్టుల పని జరుగుతున్నదని మధ్యరకపు, చిన్నతరహా నీటిపారుదల పనులుఅభివృద్ధి ప్రాముఖ్యమును వివరిస్తూ ఇవి రాష్ట్రంలో అధికంగా ఉన్నవని అన్నారు.

దేశప్రగతిని ఉదాహరిస్తూ గత 15 సంవత్సరాల క్రితము స్వాతంత్ర్యము తరువాత భారతాభివృద్ధి సంవత్సరానికి 1శాతం ఉండెననీ, రెండుపంచవర్ష ప్రణాళికలలో సంవత్సరానికి 4శాతం సాధించినదని, మూడోప్రణాళికాంశానికి ప్రతిసంవత్సరము 6శాతం సాధిస్తుందని వివరించారు. అధిక జనాభాగల భారతప్రభుత్వము కొద్దికాలములోనే సాధించిన ప్రగతి, తక్కువ జనాభాగల అమెరికా దేశము 150 సంవత్సరాలలో సాధించిందని ప్రతివారు తెలుసుకోవాలని అన్నారు

గత 15సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వము సాధించినంత ప్రగతి మరియే ప్రభుత్వముకూడా సాధించలేదని అన్నారు. ఇంతవరకు జాతీయార్జన 42 శాతమని, జనాభా పెరుగుతూ కూడా తలసరాదాయము 16 శాతం, వ్యవసాయాభివృద్ధి 41 శాతం, ఇరిగేషన్ 93 శాతం, పారిశ్రామిక ఉత్పత్తులు 94 శాతం, ఉక్కుఉత్పత్తి 120 శాతం, వస్త్రోత్పత్తి 68 శాతం అని వివరించారు.

ఆరోగ్యము, ఆర్థిక వ్యవస్థ నను సరించి, జీవితకాలము 32.5 సం॥ల నుండి 47 సం॥లు పెరిగిందన్నారు. గత పది సంవత్సరములలో ఒకటిన్నర కోట్లమందికి మాతనోద్యోగములు లభించినవి. ఇవి భారతాభివృద్ధిని నిరూపిస్తాయనిపేర్కొన్నారు. ప్రజాభివృద్ధికి దేశము సాధించిన ప్రగతిని విమర్శించుటలో అర్థంలేదన్నారు. దరిద్రము-ఆకలి ఇవి జంట పదములనీ దేశంలో కొన్నిచోట్లఉన్నదని పేర్కొన్నారు. అయినా కాంగ్రెసు ప్రభుత్వములోకి రాకపూర్వమున్నంత దరిద్రము ఇప్పుడులేదని. ఇప్పుడు సాధించుచున్న ప్రగతివల్ల ఇంకా ముందు ఈ రెండూ పదములకు అర్థమే ఉండదని అన్నారు.

శ్రీ డి. పాండు రంగారెడ్డి ఎం. ఎల్.సి. మరియు శ్రీ అవుల అంజిరెడ్డి కూడా మాట్లాడారు. (ఎ.ఎన్.ఎస్)

నగర వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు ఫోన్ నెం.4412

హైద్రాబాదు, జనవరి 13

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	50-00 53-00
గుజ్జలు	54-00 56-00
నెం. 19 నెంబర్లు	50-00 55-00
దొడ్డు బియ్యం	48-00 50-50
గర్కులు	49-00 51-00
వానకరాంలు	52-00 56-50
బంగారు తీగెలు	68-00 71-00
గొట్టెబియ్యం	49-00 46-00
24 నెంబర్లు	69-00 71-50
ఎస్.కె.కె. బియ్యం	68-00 7 -50
కొత్తసాంబర్లు	59-00 66-00
పాతసాంబర్లు	69-00 83-00
కుసుమ బియ్యం	61-00 63-00
పచ్చజొన్నలు	83-00 85-50
చట్టి జొన్నలు	84-00 89-00
తెల్లజొన్నలు	40 00 44-50
పసుపు	122-00 138-00
కందులు పెద్దవి	41-00 41-00
కందులు చిన్నవి	85-00 88-50
మినుములు	61-00 67-00
సెనగలు	45-00 48-00
పెసలు	38-00 44-00
ఉలవలు	28-50 31-00
వెల్లం	27-00 36-00
మిరపకాయలు	70-00 140-00
చింతపండు	70-00 120-00
ఉల్లిగడ్డ	13-00 16-00
యెల్లిగడ్డ	85-00 100-00
తెల్లనువ్వులు	100-00 130-00
ఆముదాలు	66-00 68-00
ధనియాలు	50-00 60-00
కుసుమలు	48-00 52-00
యిలాతివల్కు పెద్దది	92-00 100-00
యిలాతివల్కు నం॥ 15	74-00 78-00
బన్సి గోధుమలు	68 00 70-00
శర్బతి గోధుమలు	54-00 62-00
పత్తిగింజలు	84-00 87-50
కందిపప్పు పెద్దది	56-00 58-00
కందిపప్పు చిన్నది.	50-00 52-00
సెనగపప్పు	51-00 58-00
మినుపపప్పు	83-00 85-00
పెసరపప్పు	58-00 60-00
వల్కు-నూనె 10 కిలో	18-00 18-12
కల్నివేండి	28-50 28-62
అనుములు	36-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.



మా బ్రాంచి ఆఫీసు: 8560. కింగ్స్‌వే. సికింద్రాబాద్.

6 వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి

ఇద్దరుమిత్రులు

కా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, ఇ. వి. సరోజ.

నిర్మాత: డి. మధుసూదనరావు B. A.

సంగీతం యస్. రాజేశ్వరరావు.

దీపక్ మహల్ - హైద్రాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు శ్రీ నివాస్ - వరంగల్

—నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

విశ్వశాంతి పిక్చర్స్

శ్రీ జీవితం (తెలుగు)

కా: పద్మిని, శివాజీగణేశన్, రాగిణి, కన్నాంబ, తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్.

కమల్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 6-15, 9-30.

—అన్నపూర్ణా విడుదల.

చైనా దురాక్రమణచేసిన దనడందురభిప్రాయమట

కమ్యూనిసు నాయకుడు డాంగే ప్రచారం

రాయపూర్, జన 15

కేవలం కాంగ్రెసును అధికారచ్యుతం చేయాలన్న ఉద్దేశం పెట్టుకొని కమ్యూనిస్టు పార్టీ వారు పి ఎస్.పి.తోగాని జనసంఘంతోగాని స్వతంత్రపార్టీతోగాని చేతులు కలపరు అని కమ్యూనిస్టు ఎం. పి. శ్రీ ఎస్. ఏ. డాంగే యిక్కడొక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెసుతో తమకు ప్రాతిపదికే ఆశయ విభేదాలే ఉన్నాయనీ గత పథ్నాలుగు సంవత్సరాలుగా జాతీయాదాయం పెరిగిందేగాని సాధారణ మానవుని జీవన పరిస్థితులు అభివృద్ధి చెందలేదనీ శ్రీ డాంగే అన్నారు. ప్రధాని నెహ్రూ వాయకత్వానికి తిరుగు లేకపోయినప్పటికీ ఒక్క నెహ్రూయే కాంగ్రెసు కాదు కదా అని పేర్కొంటూ శ్రీ డాంగే తాను పేర్కొన్న ఇతర విషాలు కాంగ్రెసు కన్నా నికృష్టమైనవన్నారు.

చైనా వివాదం ప్రస్తావించి చైనా ఏదో దురాక్రమణ కావించిందనుకోడం దురభిప్రాయమనీ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించాలనీ శ్రీ డాంగే అన్నారు.

కాలువలో బస్సుకూలి 32 మంది మృతి

కరాచీ, జనవరి 15

నిన్న జీలం సమీపాన ఒక కాలువలో కూలిపోయిన బస్సు ప్రమాదమందు 32 మంది ప్రయాణికులు మరణించారు. 7 గురుమాత్రం బ్రతికారు. ఇదే ప్రదేశంలో ఇదే కాలువలో బస్సు కూలి నాలుగు సంవత్సరాల క్రితం 15 గురు చనిపోయారు.

ముస్లిం వక్ఫ్‌బోర్డు

ఆంధ్రప్రదేశ్ ముస్లిం వక్ఫ్‌బోర్డు అధ్యక్ష పదవికి డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది.

భారతీయ రచయితల సమితి

భాగ్యనగర్ శాఖ

భారతీయ రచయితలసమితిభాగ్యనగర్ శాఖ సభ్యులు 12వ తేదీ శుక్రవారం సాయంత్రం నల్లకుంట స్వామి వివేకానంద హైస్కూలులో సమావేశమై నూతన సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుగా దేవల్లి కుక్కుటేశ్వరరావు, ఉపాధ్యక్షులు లక్కరాజు శ్రీనివాసరావు, జనస్వామి, శ్రీ పతిశాస్త్రి, కార్యదర్శులు వై. కోదండరామ, సహాయ కార్యదర్శి శ్రీ తంగిరాల కేశవశర్మ. కార్యవర్గ సభ్యులు పెమ్మరాజు రామస్వుజారావు (విద్యానగర్), సర్వేపల్ల

ప్ర క ట న

ఇందు మూలమున సమస్త జనులకు తెలియ జేయడ మేమనగా శ్రీ కె. అర్జున్ వ॥ కృష్ణమూర్తిగారికి నల్లగొండ గ్రామములోగల సొంత భూములు సర్వే నెంబర్లు 275, 276 278 లను విక్రయించుచున్నందున, నేను ఖరీదు చేయదలచియున్నాను. ఎవరికైన ఆక్షేపణ వున్న యెడల 15 రోజుల లోపల తమకుగల ఆక్షేపణలు దిగువ అడ్రసుకు తెలుపుకొనవచ్చును. ఆ తర్వాత ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు
గట్టు నర్సింహ
నల్లగొండ

అమ్మకమునకు

బసంత్‌టాకీస్ సమీపమున బర్కత్‌పురాలో అధునాతనమైన భవనము అమ్మకమునకు గలదు స్థలవైశాల్యం 2750 చ. గజములు నెల కిరాయ రు. 331/-వచ్చును అన్ని విధములైన సౌకర్యములు గలవు.

సంప్రదించండి :
ప్రొఫెసర్ : గాడ్గిల్
3-4-215, ఆనంద విలాస్
ప్రభాత్‌టాకీస్ - ఎదుట
హైదరాబాద్ (ఆం. ప్ర)

తప్పిపోయినాడు

యు. యాదగిరి, వయస్సు 20 సంవత్సరములు ఎత్తు 5 అ. 2 అంగుళములు తలముందు భాగమున కురువుల మచ్చలు, పొట్ట మీద పుట్టుమచ్చగలిగియున్నాడు. ఇతను 12-1-62 న యింటి నుండి వెళ్ళిపోయినాడు. ఈ పిల్లవాని సమాచారము తెలిసే యెడల ఉప్పరి నర్సింలు ఇంటి నెం. 331. ఆడిక్ మెట్ పోలీస్ స్టేషన్ ఎదుటగల గేటులోపల, విద్యానగర్ హైద్రాబాద్-7కు తెల్పగలరు.

యాదగిరికి మీ అమ్మ చాలా జబ్బుగా వున్నది వెంటనే ఇంటికి రాగలవు.

ఇట్లు : నీ తండ్రి.

ప్ర క ట న

ఇందుమూలమున అందరికి తెలియ జేయున దేమనగా నల్లగొండ నివాసి దావూద్ సేటు వల్ద్ అహమద్ గారికి నల్లగొండలో గాంధి పార్కుకు ఆనుకొనియున్న ఇల్లు నెం. 4-9 ను కొనుటకు నిశ్చయించుకొనియున్నాము. కావున పైయింటికి ఎవరికయిన ఏ విధమైన ఆక్షేపణలు వుండే యెడల 15 రోజులలోపున దిగువ వారికి అందజేయవలెను. తదుపరి ఎట్టి ఆక్షేపణలు చెల్లవు.

48

ఇట్లు
ఆర్యవైశ్య సంఘం
నల్లగొండ
రిజిష్టర్డ్ నెం. 51.

అమ్మకపు నోటీసు

సెంట్రల్ చాందా, దక్షిణ చాందా, డివిజన్ రాజూరా సబ్ డివిజన్, తూర్పు చాందా డివిజన్, మరియు పశ్చిమచాందాల అటవీశాఖలోని స్టాండింగ్ కోప్స్ (థిన్నింగ్ కోప్స్) నిల్వ కలప, డిపోల లాట్లు మరియు లక్క, జిగురు, హర్రాలకు సంబంధించి యున్న వాటిని చాందాలోని పశ్చిమ చాందా డివిజనల్ కార్యాలయములో 1961 నవంబర్ 13, 14 తేదీలలో అమ్మకము కాకుండా యున్నట్టి వాటిని దిగువ క్రమము ప్రకారం, 1962 ఫిబ్రవరి 14, 15 తేదీలలోను, అవసరమయ్యే యెడల తరువాత రోజులలో ప్రతిరోజు ఉ॥ 11-0గం॥ వేలం అమ్మకము జరుగును.

1. సెంట్రల్ చాందా ఫారెస్టు డివిజన్.
2. సౌత్ చాందా ఫారెస్టు డివిజన్.
3. రాజూరా ఫారెస్టు సబ్ డివిజన్.
4. ఈస్టు చాందా ఫారెస్టు డివిజన్.
5. వెస్టు చాందా ఫారెస్టు డివిజన్.

పై క్రమము ప్రకారం డివిజన్ వారిగా అమ్మకం జరుగును. ఒక డివిజన్ అమ్మకం పూర్తయిన తరువాత మరొక డివిజన్ వేలం నిర్వహించబడును.

కొనదలచినవారు అమ్మకపు జహిర్ నామ, ఇతర వివరముల పొందుటకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ల సంప్రదించవలెను.

చాందా
5-1-62.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
సెంట్రల్ చాందా డివిజన్.
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
సౌత్ చాందా డివిజన్.
సబ్ డివిజనల్ ఫారెస్టుఆఫీసర్,
రాజూరా సబ్ డివిజన్.
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
ఈస్టు చాందా డివిజన్.
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
వెస్టు చాందా డివిజన్.

వే ల ము ప్ర క ట న

యిందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది యేమనగా డివిజన్ మహబూబ్‌నగర్‌లోని తునికి ఆకుల మామిలా యూనిట్లు మూడు సంవత్సరముల ముద్దతుతో (అనగా 1962 నుండి 1964 వరకు) మరియు 1962 సంవత్సరము తాలూకు కర్రకోపుల వేలము 1962 సం॥ జనవరి 27 మరియు 29 తారీఖులలో ఫారెస్టు డివిజన్ ఆఫీసులో వేలము వేయబడును. పూర్తి వివరములతో వేలము ప్రకటన విడిగా తెలుపబడును.

మహమ్మద్ రఫీయుద్దీన్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
మహబూబ్‌నగర్.

ప్ర క ట న

ఆసిఫాబాదు బీడీ ఆకుల వేలము

1962 నుండి 1964 వరకు (మూడు సంవత్సరములకు) బీడీ ఆకుల వార్షిక వేలములు 30, 31 జనవరి 1962 మంగళవారము, బుధవారములలో మొదటి రోజు 1 గంట పగలు. రెండవరోజు 11 గంటలకు మంచిరియాల డివిజన్ ఫారెస్టు ఆఫీస్ హాలులో ఆసిఫాబాదు డివిజనల్ ఆఫీసరుగారిచే జరుపబడును. యితర వివరములు ఆసిఫాబాదు డివిజనల్ ఫారెస్టు ఆఫీసు హెడ్ క్వార్టరు కాగజునగరులో తెలుసుకొనవచ్చును.

సర్వోత్తమరావు
డివిజనల్ ఆఫీసర్
ఆసిఫాబాదు

కృశ్చేవ్ ఏంచేశాడు?

(మొదటిపేజి తరువాయి)

ప దేశాలనుండి వస్తుందో అర్థం కాదు. నిన్నటి దేశనాయకుడు నేడుపిద్రోహి రష్యాలో స్టాలిన్ నేతృత్వానికి ఆదరపట్టింది. స్టాలిన్ నియంతృత్వపరిపాలన కాలంలో కృశ్చేవ్ వుండి చేసిన దేమిటి అన్న ప్రశ్న కలుగుతుంది? అంతర్జాతీయంగా ప్రేరణ అల్లావుంచి జాతీయముగా వీరు మాతృ దేశానికి చేస్తున్న విద్రోహం ప భారతీయుడూ సహించరానిది. తెలంగాణాలో పీపుల్స్‌వార్ పేరిట వారుజరిపిన హింసాకృత్యాలు, హత్యలూ ఎంత దారుణమైనవో మీకు చెప్పనక్కర లేదు. కాంగ్రెస్ పార్టికి యిలాంటి క్షుద్రమైన చరిత్ర లేదు. అది సుస్థిరమైంది. ప్రత్యేక సంస్కృతి జాతీయత, నాయకత్వం వున్నది అన్నారు.

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు ప్రసంగిస్తూ హింసా దౌర్జన్యాలు రక్తపాతంతో పక్షప్రవృత్తిని కమ్యూనిస్టులు దేశ విద్రోహకర విధానాలకు అనుసరిస్తున్నారనీ, తెలంగాణాలో ముఖ్యంగా ఖమ్మం వల్గొండ జిల్లాలలో వీక్షించిన హత్యాకాండ నేటికీ కన్నులకు కట్టినట్లుగావున్నదనీ ఇలాంటి దేశవిద్రోహులకు ఓటునిచ్చి గెలిపించడం దేశాన్నిశోరి నాశనము చేసుకోవడమేనని, భావిపంతతికిఅన్యాయంచేసినవాళ్ళమవుతామనీఅన్నారు.

ఈ సభలో ఇంకా శ్రీయుతులు జలగం వెంగళరావు శ్రీమతి టి.లక్ష్మీకాంతమ్మ తదితరులు ప్రసంగించారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా కృతజ్ఞతలతో సభముగిసింది. సభానంతరం మహబూబ్ దళంవారు రుద్రమదేవి బుర్రకథ చెప్పారు.

స్థానిక కార్యకర్త సంఘ భవనంలో జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంకూడా జరుపబడింది. ఈసమావేశములో జిల్లాలోని పలువురు కార్యకర్తలు సుమారు వేయిమంది పాల్గొన్నారు. సమావేశానికి శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు.

మాజీ మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి కార్యకర్తలకు ఎన్నికల సందర్భముగా ఆచరించవలసిన విధులను గూర్చి వివరించారు. శ్రీయుతులు బొమ్మకంటి సత్యనారాయణరావు, కె. వెంగళరావు, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, గెల్లా కేశవరావు, కందిమళ్ళ వెంకట్రామారావు, అక్కినేని నరసయ్య ప్రభృతులు ప్రసంగించారు.

ప్రజాస్వామ్యానికి అదుపులవసరం

అప్పుడే దేశం పురోగమిస్తుందని

శ్రీ మొరార్జీ వెల్లడి

రాజ్‌కోట్, జన 15

ప్రజాస్వామ్యానికి అదుపులు అవసరం కొన్ని అదుపులు లేకున్న ప్రజాస్వామ్య దేశం పురోగమించలేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

గతరాత్రి యిచట ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ రాజకీయాధికారము నకు అదుపు లేకున్న అధికార దాహం జనిస్తుంది. ప్రజాస్వామ్యంలో ఓటర్లకు సంపూర్ణాధికారముంది. కనుక అధికారంలో నున్నవారిని అదుపులో నుంచుటకు యెన్నికలు ఉపకరిస్తాయని శ్రీ దేశాయ్ చెప్పారు.

కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షాన్ని ప్రోత్సహించాలని చేసిన సూచనను ప్రస్తావించి అట్టి సూచన విచిత్రంగా ఉందన్నారు. ప్రతిపక్షాన్ని కాంగ్రెస్ ఆహ్వానిస్తుంది. ప్రతిపక్షాల మార్గంలో అడ్డెవుడూ అవరోధాలను కలిగించదు. అవి ప్రజలఅభిమానాన్ని చూరగొని బలపడాలి. అట్టిది నిజమైన సేవ ద్వారా సాధ్యమని శ్రీ దేశాయ్ తెలిపారు.

కాంగ్రెస్ అధికారమునకు అంటియుండటం దనుటను శ్రీ దేశాయ్ ఖండిస్తూ పార్టీ అధికారాన్ని స్వంతఆస్తిగా పరిగణించలేదని, అలాచేయుట కాంగ్రెస్‌కు యిష్టంకూడా కాదని, యితర పార్టీ లేవైనా అధికారాన్ని పొందగలిగితే సంతోషమేనని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లైసెన్సు, వర్మిట్ల రాజ్యమని స్వతంత్రపార్టీ చేసిన విమర్శను ప్రస్తావించి అవి పారిశ్రామికాభివృద్ధికవసరమని, వాటికి కొన్ని నిబంధనలున్నాయని, అట్టి నిబంధనల సమసరించి లైసెన్సులు, వర్మిట్లుయివ్వబడినందునవే దేశం ప్రస్తుత స్థాయికి చేరగలిగిందని, లేకున్న ఆర్థికంగా యెంతో దెబ్బతినేదని శ్రీ దేశాయ్ చెప్పారు.

సహకార సేద్యాన్ని ప్రస్తావించి అది కాంగ్రెస్ ముఖ్య విధానాలలో ఒకటన్నారు. అయితేయిష్టంలేకున్నా సహకార సేద్యాన్ని అవలంబించాలని ఎవరినీ బలవంత పెట్టుట జరుగదు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాకున్నా ప్రజాసేవ మాత్రం చేస్తుందని శ్రీ దేశాయ్ స్పష్టీకరించారు.

మహబూబునగర్ రాష్ట్రాని కాదర్శం కావాలి

(మొదటిపేజి తరువాయి)

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నత్తూరి రంగయ్య మాట్లాడుతూ స్థానిక కాంగ్రెసు అభ్యర్థి రణజాలంటూ స్థానికంగా వెలువడిన కరపత్రమును ఖండించారు. మత దృక్పథము విడనాడి ప్రజలు కాంగ్రెసును గెలిపించాలెనని తెలిపిరి. శ్రీ జనార్దనరెడ్డి ప్రసంగానంతరము అధ్యక్షపీఠమునుండి శ్రీ కె. శిద్దిలింగప్ప గారు ప్రసంగిస్తూ ఈ జిల్లాలో కాంగ్రెసేతర పార్టీల ప్రాబల్యము లేదు కాని స్వతంత్రులైన అభ్యర్థుల కెడద కనుపించుచున్నదని ఈ స్వతంత్రుల ధ్యేయము కత్తి మీద సాము లేని గుర్రమువంటిదని కావున స్వతంత్రులు ప్రజలు బలపరచుట మంచిదికాదనీ అన్నారు. మహబూబునగర నియోజకవర్గములో ముస్లిమత్వము లేదు కావున ప్రజలు కాంగ్రెసు నిర్ణయించిన అభ్యర్థి ఇబ్రహీంఅలీని గెలిపించి కాంగ్రెసుపై భక్తివిశ్వాసాలు ప్రకటించాలని వివరించారు.

కాంగ్రెస్ కార్యకర్తలసమావేశం

డి. సి. సి. కార్యాలయములో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశము కూడా జరిగినది. శ్రీనరోత్తమ రెడ్డి ఈ సమావేశములో ప్రసంగిస్తూ మహబూబునగరం జిల్లా కాంగ్రెస్‌కు పెట్టనికోట అందువల్ల ఈమూడోఎన్నికలలో జిల్లాలోని 14 అసెంబ్లీస్థానాలు 2 పార్లమెంటుస్థానాలందు కాంగ్రెస్ విజయము సాధించుటకై కాంగ్రెస్ కార్యకర్తలు భేదాభిప్రాయాలుమరచి కృషి చేయాలని కోరారు శ్రీ రెడ్డి.

టిక్కెట్టు లభించనంత మాత్రాన కొందరుకాంగ్రెస్ వాదులు డి.సి.సి.తో సంప్రదించకుండా ఒక సమావేశము జిల్లాస్థాయిలో జరుపుచున్నారనితెలిసినది. అభ్యర్థుల నిర్ణయంపట్ల ఏలాటి మార్పు జరగబోదని కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీదేశాయ్, లాల్ బహదూరు శాస్త్రి ప్రముఖులు ప్రకటిస్తూ ఉన్నారు. హఠాత్తు కాంగ్రెస్ మహాసభలో అసంతృప్త కాంగ్రెస్ వాదుల తీర్మానము వీగిపోయినట్లు మనము పత్రికలలోచదివినాము కాంగ్రెస్‌ను ఎదిరించి పోటీపడే కాంగ్రెస్ వారు ఆ సంస్థకు ఎంతో అపకారము చేస్తూ ఉన్నట్లు గ్రహించాలని అన్నారు. నేటి అధికారవికేంద్రీకరణములో సేవచేయు అవకాశముచాలాకలదనీ ఎం.ఎల్.ఏ. పదవులకు ప్రాకులాడుట సమంజసం కాదని వివరిస్తూ జిల్లా మొత్తములో అన్ని స్థానాలను కాంగ్రెస్ గెలుపొందునట్లు చూడాలని ఉద్బోధించిరి.

'గోవా ప్రత్యేక రాష్ట్రంగా ఉండరాదు'

హైదరాబాద్, జనవరి 14

భారతీయ జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి, నిన్న ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ గోవాను ప్రత్యేక రాష్ట్రంగా ఉంచరాదని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. తమ పార్టీ గోవా విషయమై ఎక్కువ శ్రద్ధ కలుగజేసుకోదనీ, దానిని మైసూరులోగాని, మహారాష్ట్రంలోగాని చేర్చాలనీ, అయినా భారత ప్రభుత్వమే తగు నిర్ణయం తీసుకొంటుందన్నారు. గోవా కేంద్ర పాలిత రాష్ట్రంగానాక రాష్ట్రపాలిత భాగంగా ఉండాలని విపులీకరించారు.

గత పది సంవత్సరముల నుండి గోవా విముక్తికి జనసంఘం ఎంతో ప్రయత్నించిందనీ, కాని ఎన్నికల సమయంలో కాంగ్రెసు ప్రభుత్వము గోవాపై విజయచర్య గావించి, తమ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకొన్నదని విమర్శించాడు. కాశ్మీరు విముక్తికి ప్రధాని నెహ్రూ సూచించిన సరిహద్దు రేఖల ప్రాతిపదికను భారత ప్రజలు వ్యతిరేకించాలని శ్రీ జోషి అభ్యర్థించారు. ఈ విధానము చాలా హానికరమైనదనీ, నెహ్రూ సూచించవలసినదికాదనిఅన్నారు. భారతప్రభుత్వము కాశ్మీరు ఆక్రమితభాగ విముక్తికి ఇంకా దృఢమైన విధానమును త్వరితగతిలో అవలంబించాలనిహెచ్చరించారు.

సెంట్రల్ రైల్వే నోటీసు

1. సెంట్రల్ రైల్వేలోని సికింద్రాబాదు డివిజన్ లోగల పర్విని లో కాంట్రాక్టుపై కాహాహార మాంసాహార రిఫ్రెషుమెంట్ రూమ్‌ల (పాశ్చాత్య మరియు భారతీయ పద్ధతులలో) నిర్వహించుటకు కేటరింగ్ లో పూర్వానుభవముగల వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. దరఖాస్తులలో యీ దిగువ సమాచారమును ఇవ్వాలి.

(ఎ) దరఖాస్తుదారు పూర్తి పేరు చిరునామా.

(బి) నివాసస్థలము.

(సి) ఇంతకు క్రితముగల కేటరింగ్ అనుభవమును వివరించుతూ సర్టిఫికెట్లు పొందుపరచాలి.

(డి) జిల్లాకలక్టర్ లేక డి.ఎస్.పి. మండి ఆర్థిక పరిస్థితి మరియు నడవడి బాగుగా ఉన్నదని సర్టిఫికెటును జతపరచాలి.

(ఇ) ఈ రైల్వేపై కాని లేక ఇతర రైల్వేలపైగాని తాము నిర్వహించిన కేటరింగు కాంట్రాక్టువివరముల దరఖాస్తుదారు స్పష్టముగా వెల్లడించాలి.

(ఎఫ్) దరఖాస్తుదారు పెడ్యూల్డు కులము లేక తెగకుచెందిన వారైనట్లయితే జిల్లా మెజిస్ట్రేటునుండి ఒకసర్టిఫికెటును జతపరచాలి.

3. ఈ రైల్వేపైగానిఇతర రైల్వేలపైగాని వాల్గుయూనిట్లతోసమానమగు కేటరింగు లేక వెండింగ్ కాంట్రాక్టుల ప్రస్తుతము కలిగి ఉన్నట్టివారు ఈ కాంట్రాక్టుకై అప్లయి చేయ అనర్హులు.

4. సెలక్టు చేయబడిన అభ్యర్థి రైల్వేఅధికారులతో వ్రాతపూర్వకమయిన అగ్రిమెంటు చేసుకొని నిర్ణీతమైన లైసెన్స్‌ఫీజు, కిరాయా, సెక్యూరిటి డిపాజిట్ మున్నగునవి అడ్వాన్సుగాచెల్లించాలి. ఈసందర్భములో మరకులు ఇతర నిబంధనల డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సికింద్రాబాదు నుండి పొందవచ్చును.

5. డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ పేర దరఖాస్తులు రిజిస్టర్డు పోస్టులో సీలుచేయబడి, కవరుపై "వర్మినిలోగ్రిఫెస్ మెంట్ రూమ్‌కై కాంట్రాక్టు నిమిత్తం" అని వాసి 1962జనవరి 27వ తేదినగాని అంతకుముందు గాని అందునట్లు పంపాలి. ఈ తేదీతర్వాత వచ్చు దరఖాస్తులు పరిశీలింపబడవు. దరఖాస్తుదారులు స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకై ఈతని కార్యాలయానికి రావాలి. ఈ ఖర్చుల రైల్వేవారు భరింపబోరు.

మందుల అభరణాలు

మాస్కో, జనవరి 15

సిరిండి లేకుండా టీకాలను వేసేందుకై మందు గాజులనూ ఉంగరాలనూ, కమ్మలనూ ఇక్కడి విజ్ఞాన శాస్త్రవేత్తలు తయారు చేశారు. ఈ ఆభరణాలలో చర్మానికి తగిలే చోట మామూలు రబ్బరు ఉంగరము ఒకటి యేర్పాటు చేయబడి ఉంటుంది. ఆభరణాలను ధరించే ముందు యీ రబ్బర్ ఉంగరం వాక్సీన్ ద్రావకములో ముంచి ఆరబెట్టబడుతుంది.

ఈ మందు ఆభరణాలనుఒక పక్షం రోజులు ధరిస్తే చాలు. వాక్సీన్ క్రమంగా చర్మంలోకి ప్రవేశిస్తుంది.

అన్ని కాలాలకు సరిపడిన ఉత్తమ టెక్నికలర్ చిత్రం

రాజ్‌కమల్స్- శాంతారాం వారి

రాజకమల్ చిత్ర

★ శ్రీ ★

నటీనటవర్గం: సంధ్య, వి. శాంతారాం, రాజశ్రీ శాంతారాం.

క్రిక్కిరిసిన ప్రేక్షక సమూహంతో ప్రదర్శింపబడుచున్నది.

బసంత్ హైద్రాబాద్. ★ ప్లాజా సికింద్రాబాద్.

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

ఉచిత పాసులు చెల్లనేరవు.

నేటి రాత్రి నేటి రాత్రి

కన్నకొడుకు వికారస్వరూపిఅయినమా విసర్జించుట న్యాయమా? వికార స్వరూపమైనమా మానవునికి అపేక్షలు, ఆశయాలు పోవునా? ఈ క్లిష్టసమస్యలకు సమాధానం.....

సుభిక్ష వారి:

బికారి రాముడు

తారాగణం: కాంతారావు, పి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి, సీత, ఋష్యేంద్రమణి.

దర్శకత్వం: పాలగుమ్మి పద్మరాజు
నిర్మాత: బి. ఆర్. నాయుడు

సాగర్ హైద్రాబాద్ 2-45, 6-15, 9-30 గం॥
చిత్రా సికింద్రాబాద్ 6-15, 9-30.
మార్కండేయ వరంగల్

—సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

ఇండోనీషియా టార్పెడో బోట్లపై కాల్పులు

తమ జలాలలో ప్రవేశించాయని డచ్‌వారిచర్య

దిహేగ్, జనవరి 15

పశ్చిమ ఇరియన్ దక్షిణతీరంలో ఇండోనీషియా మోటార్ టార్పెడోలు-డచ్ యుద్ధనౌకల మధ్య నేడు కాల్పులు ప్రారంభమైనవి.

ఈకోస్తాలోగస్తీతిరుగుతున్న డచ్ యుద్ధనౌకలు ఇండోనీషియా టార్పెడో బోట్లపై రాత్రి 9-30 గంటలకు కాల్పులు జరిపినవని యిందువల్ల ఒక టార్పెడో బోటుకు నిప్పంటుకున్నదని ఒకటి మునిగిపోయిందని తెలుస్తున్నది.

పశ్చిమ ఇరియన్ సమస్యపై డచ్ మరియు ఇండోనీషియా సాయుధ దళాలమధ్య ఘర్షణ ప్రారంభమవడం ఇదే తొలిసారి- ఈ కాల్పుల ఇండోనీషియాపై యుద్ధప్రకటనగా భావింపవచ్చునని డచ్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించగా సమాధాన మివ్వ నిరాకరించాడు. ఇంతవరకు వివరాలు అందలేదని తెలిపాడు-

కాశ్మీర్ విమోచనోద్యమం

పశ్చిమ దేశాలుసహాయపడకున్న ముస్లిం కాన్ఫరెన్సు ప్రారంభిస్తుందట

కరాచి, జన 15

ప్రస్తుతం సమితికి నివేదించబడ్డ కాశ్మీర్ సమస్యపట్ల పశ్చిమ స్నేహదేశాలు పాకిస్తాన్‌కు సహాయపడకున్న విమోచనోద్యమాన్ని ప్రారంభిస్తామని పాకిస్తాన్ కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్సు ప్రకటించింది.

ముస్లిం కాన్ఫరెన్సు కార్యనిర్వాహకవర్గం నిన్న చౌదరిగులాం అబ్బాస్ అధ్యక్షతన రావల్పిండిలో సమావేశమై పై తీర్మానం చేసింది.

భద్రతా మండలిలో రష్యా భారత దేశాన్ని బలపరుస్తున్నందున కాన్ఫరెన్సు కార్యనిర్వాహక వర్గం నిరసన వెల్లడించింది.

రష్యా భారతదేశాన్ని బలపరచుటలో కొంతవరకు అర్థముంది. కాని అమెరికాద్వంద్వంగా వ్యవహరించుట తమస్నేహ దేశాన్ని మోసగించుటేనని తీర్మానంలో పేర్కొనైనది.

9 వ సంయుక్త వారము

సుబోధ్ ముఖర్జీస్

జంగ్లీ (ఈస్ట్‌మ్యాన్ కలర్)

కా॥ అంచాలరాణి సైరాబాన్, షమ్మీకపూర్, శశికళ, అనూప్‌కుమార్, అజిత్, లలితాపవార్, హెలెన్.

నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ
సంగీతం: శంకర్ - జైకిషన్

దిల్‌షాద్ హైద్రాబాద్ ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30

అజంతా సికింద్రాబాద్

కలకత్తాలో ఎమ్. సి. సి. మరియు ఇండియాల మధ్యన జరిగిన బాల్బవ క్రికెట్ ఆటల పోటీల న్యూస్ రీల్ అజంతా టాకీసులో చూపించబడుచున్నది.

మరియు ప్రకాశ్- సుల్తాన్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

వైశ్య బ్యాంక్ లిమిటెడ్

షెడ్యూల్డ్ బ్యాంక్: స్థాపితం: 1930.
రిజిష్టర్డ్ ఆఫీసు: వైశ్య బ్యాంక్ బిల్డింగ్, ఎవెన్యు రోడ్, బెంగ్లూర్ సిటి.

సీజన్ డిపాజిట్లు

(రు: 5,000/-అంతకుపైన) 3 మాసములు సంవత్సరమునకు 4½%; 4 నుండి 6 మాసములు సంవత్సరమునకు 5%

(రు: 25,000/- అంతకుపైన) సంవత్సరమునకు 5%; సంవత్సరమునకు 5%

ఇప్పుడు అంగీకరించబడుచున్న వి:
వివరములు మా కార్యాలయములలోని దేనినుండైన పొందవచ్చును.

కె. సూర్యనారాయణ చెట్టి
జనరల్ మేనేజర్.

సానిక కార్యాలయములు

సికింద్రాబాద్ జనరల్ బజార్ వీధి ఫోన్: 72486.
హైద్రాబాద్ బి. శంకర్‌లాల్ బిల్డింగ్ అబిడ్ రోడ్, ఫోన్: 35451.

Edited Prin andted Published by N.Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printingpress Hyderabad A P

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టి ట్ టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనిని చేయడానికి ప్రసిద్ధివహించిన సంస్థలనుంచి, పబ్లిక్ వర్క్సుశాఖ రిజిస్టర్ అయిన కాంట్రాక్టర్ల వద్ద నుంచి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు విధం	ట్రజరి చలానా ద్వారా కట్టవలసిన బయానా ధనం	రొక్కం ద్వారా గాని ఎం. ఓ. ద్వారా గాని టెండరు ఫారం ఖరీదు
ఫతేమైదానం వద్ద స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం బేస్ మెంట్ లెవల్ లో గ్యాలరీల నిర్మాణం టాప్ పోర్షన్ రెండు మెట్ల బ్లాకులతో సహా	రు. 5,28,400	పీస్‌వర్క్ కె-2	18,210	రు. 25-50 న. పై.

1. టెండర్లు 12-2-1962 వ తేది సాయంత్రం 3-30 గంటల వరకు స్వీకరించబడును.
2. టెండర్లను యీ క్రింద సంతకము చేసినవారు 12-2-1962 వ తేది సాయంత్రం 4-00 గంటలకు తెరుస్తారు.
3. రేట్ల షెడ్యూలు ఇతర వివరములతోసహా టెండరు ఫారములను 29-1-1962 నుంచి 7-2-1962 వ తేదీ వరకు ఆఫీసు పనిచేయు వేళలందు పైన తెలిపిన ధరనుచెల్లించి పొందవచ్చును.
4. అగ్రిమెంటు కాగితంపై సంతకం చేసిన తేదీ లగాయతు 12 నెలలలోపల యీ పనిని పూర్తిచేయాలి. కాని 31-3-1962 తేదీ నాటికి రూ. 50,000 లు ఖరీదుచేసే పనిని చేయాలి.
5. ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను దఖలుపరిచే కంట్రాక్టర్లు మాత్రమే యీ టెండరు పనికి అర్హులు.
6. ఈ పని ఎం. డి. ఎస్. ఎస్. ను అనుసరించి జరగవలెను.
7. టెండరు ఫారములను ఇతర స్థలాలనుంచి పొందగోరే కంట్రాక్టర్లు యీ పనిని ముందుగానే చేసుకోవాలి. పోస్టల్ శాఖవల్ల జరిగే జాప్యాన్ని యీ ఆఫీసు అంగీకరింపజాలదు.

సం. పి. చందర్ రావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్స్ సర్కిల్.

16 వ మహత్తర వారం

పోదరంవాటి మునిమనవా

పెళ్ళికానిపిల్లలు

దర్శకత్వం సి.యస్.రావు

రీగల్- ఖైరతాబాద్

ఆటలు: 6-30, 9-30.

2 వ వారము:
వెంకటలక్ష్మి- ఖమ్మం. శ్రీనివాస్ టాకీస్- రామవరం.
జైహింద్ - సూర్యాపేట. —రామకృష్ణా పిక్చర్సు విడుదల